# జనపదం
J A N A P A D H A M

హైదరాబాద్ | గురువారం 14 నవంబర్ 2024 | సంచిక: 1 సంపుటి: 156

తెలుగు దినపత్రిక





ఘనస్వాగతం పలికిన మహారాష్ట్ర ప్రజలు....

..........వివరాలు 4లో

# వేడుకలకు వేళాయే..

**విజయోత్సవ సంబురాలు..**

- నేటి నుంచి డిసెంబర్ 9 వరకు..
- నేడు ఎల్బీ స్టేడియంలో ప్రజా విజయోత్సవాలకు శ్రీకారం
- 14 వేల మంది విద్యార్థులతో సీఎం సమావేశం
- రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో సాంస్కృతిక కార్యక్రమాలు
- అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిన యంత్రాంగం



**జనపదం, హైదరాబాద్ సిటీ:**

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా విజయోత్సవాలకు సమయం ఆసన్నమైంది. వచ్చే నెల 7న కాంగ్రెస్ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తికానున్న నేపథ్యంలో నేటి నుంచి 26 రోజుల పాటు రాష్ట్రవ్యాప్తంగా విజయోత్సవ వేడుకల నిర్వహణకు రాష్ట్ర సర్కార్ శ్రీకారం చుట్టింది. ఉత్సవాల నిర్వహణపై ఇది వరకే భేటీ అయిన మంత్రివర్గ ఉప సంఘం ఏ రోజు ఏ కార్యక్రమం చేపట్టాలో సమిష్టి నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో తొలి రోజు గురువారం మాజీ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జయంతి బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎల్బీ స్టేడియంలో దాదాపు 14 వేల మంది పాఠశాల విద్యార్థులతో విద్యా దినోత్సవ నిర్వహణకు అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. సీఎం రేవంత్ రెడ్డి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. ఇందులో ఈ ఏడాది కాలంలో విద్యార్థుల కోసం చేసిన గణనీయమైన మార్పులు, డైట్ చార్జీల పెంపు, రాష్ట్రంలోని అన్ని పాఠశాలలో మౌలిక సదుపాయాల కల్పన, ఇంటి ......(తరువాయి 4లో)



# రాష్ట్రంలో కమీషన్ల పాలన

- తెలంగాణను లూటీ చేస్తోన్న కాంగ్రెస్ నేతలు
- 6 గ్యారంటీల్లో ఒక్కటీ అమలు చేయలేదు
- తెలంగాణ పైసలన్నీ మహారాష్ట్రలో ఖర్చులకు..
- కాంగ్రెస్ కుట్రలను తిప్పికొట్టండి
- మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో కేంద్రమంత్రి బండి సంజయ్

4

## ముందస్తు ప్లానే..

ప్రణాళిక ప్రకారమే వేదిక మార్పు

మొత్తం 46 మంది నిందితులు..

16 మంది అరెస్ట్

లగచర్ల రిమాండ్ రిపోర్ట్ లో కీలక అంశాలు



## మాజీ ఎమ్మెల్యే పట్నం అరెస్ట్

- ఉదయమే అదుపులోకి తీసుకున్న పోలీసులు
- వికారాబాద్ కలెక్టర్‌పై దాడి కేసు ఉదంతం
- ప్రధాన నిందితులతో సంబంధాలు
- కోర్టులో హాజరు.. 14 రోజుల రిమాండ్..
- రిపోర్ట్ లో కేటీఆర్ పేరు ప్రస్తావన..



## ఎవరినీ వదిలిపెట్టం

- కలెక్టర్ పై దాడి వెనక కేటీఆర్ హస్తం
- ప్రభుత్వంపై ఉద్దేశపూర్వకంగా బీఆర్ఎస్ కుట్రలు
- ఆర్ ఓ ఆర్ చట్టానికి తుది మెరుగులు దిద్దుతున్నాం
- త్వరలోనే ఇందిరమ్మ లబ్దిదారుల ఎంపిక
- ముఖాముఖిలో మంత్రి పొంగులేటి



# అంతిమ లక్ష్యం ఆయనే...?
## టార్గెట్ కేటీఆర్..

**అన్ని దారులు అరెస్ట్ దిశగానే..?**

**లగచర్ల ఘటనలో పేరు ప్రస్తావన..**

ఇప్పటికే మాజీ ఎమ్మెల్యే పట్నం అరెస్ట్..

మరింత మందిపై నిఘా ఉంచామన్న ఐజీ

బాధ్యుల జాబితా పెరిగే అవకాశం..

త్వరలోనే మరిన్ని అరెస్టులుంటాయనే సంకేతాలు..

2

**అటు తిరిగి., ఇటు తిరిగి.. ఆఖరుకు చేయాల్సినది అదే అనే ఇండికేషన్. ఏదైనా జరగని, ఏమైనా కాని రాష్ట్రంలో తర్వాతి తంతు కేటీఆర్ అంతే అనే సంకేతాలు. ప్రభుత్వాన్ని నిలదీస్తున్నారనే పర్యావసనాలో., ప్రతిపక్షాన్ని బలహీనం చేయాలనే కుట్రో., కాదంటే జరుగుతున్న పరిణామాలకు నిజంగా కర్త, కర్మ, క్రియ రామారావే అనే అనుమానాలోగానీ చూస్తున్న పరిస్థితులు ఆయనను మూసేయడానికే అనేది స్పష్టం. సర్కార్ చర్యలను నిలువరిస్తున్నాడా.., నిజంగానే ప్రజల కోసం పోరాడుతున్నాడా.. అనేది ఇప్పుడప్పుడే తేలికాదుగానీ, రాజకీయం మాత్రం రోజురోజుకు వేడెక్కుతున్నది. కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య ప్రతిదీ ఓ యుద్ధ సన్నివేశాన్ని పోలిన సందర్భంగానే మారుతున్నది. సీఎంను ఎండగట్టే పనిలో కేటీఆర్., ఆ అడ్డంకిని తొలగించుకుంటే ఇబ్బందులుండవనే ఆలోచనలో సర్కార్ పెద్దలు., ఇలా ఒకరిపై ఒకరు పైచేయి సాధించాలనుకునే ప్రయత్నంలో రోజుకో కొత్త రాజకీయం తెరపైకి వస్తున్నది.**



## రేవంత్ ను అరెస్టు చేయాలి

- నన్నెందుకు అడ్డుకుంటారు..?
- కలెక్టర్ ను కలిసేందుకు అపాయింట్ మెంట్ ఉంది
- ఎంపీగా పర్యటన చేయవద్దా..?
- బీజేపీ ఎంపీ డీకే అరుణ ఫైర్
- నిరసనగా రోడ్డుపై బైఠాయింపు..

2

## పట్నంకు అండగా ఉంటాం..

- పోలీసులు సీఎం ప్రైవేట్ సైన్యంగా వ్యవహరిస్తున్నారు..
- కేసు చెప్పకుండా మహేందర్ రెడ్డిని అరెస్టు చేశారు..
- రేవంత్ ది తుమ్మితే ఊడిపోయే పదవి..
- అధికారం శాశ్వతం కాదు..
- పాలనపై దృష్టిపెడితే బాగుంటుంది..
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్..
- పట్నం మహేందర్ రెడ్డి కుటుంబ సభ్యులకు పరామర్శ..



# ధాన్యం దళారుల పాలు..

- సర్కార్ నిర్లక్ష్యమే ప్రధాన కారణం..
- తాగుబోతుల తెలంగాణే సీఎం లక్ష్యం..
- అందుకే మద్యం అమ్మకాలపై టార్గెట్ పెట్టారు..
- సర్కార్ సగం ధాన్యం కూడా కొనట్లేదు..
- అన్ని వర్గాలకు రోడ్లపైకి తెచ్చిన ఘనత ఈ ప్రభుత్వానిది..
- మాజీ మంత్రి హరీష్ రావు
- వడ్ల కొనుగోలు కేంద్రం సందర్శన..

2

# కూల్చడం మీ తరం కాదు..

- తలకిందులు తపస్సు చేసినా ఏం చేయలేరు..
- కేటీఆర్ అరెస్ట్ ఖాయం..
- గవర్నర్ సహకరిస్తారనే నమ్మకం ఉంది..
- తిరస్కరిస్తే చట్టప్రకారం ముందుకెళ్తాం..
- ఫార్ములా ఈ రేస్ కేసులో గవర్నర్ పై నమ్మకం ఉంది
- మీడియాతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



**జనపదం, హైదరాబాద్ బ్యూరో**

కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు తలకిందులు తపస్సు చేసిన ప్రజా ప్రభుత్వాన్ని అస్తిరపరచలేరని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సవాల్ విసిరారు. ప్రజా సంక్షేమానికి కట్టుబడి ఆ దిశగా అహర్నిషలు కృషి చేస్తున్న కాంగ్రెస్ సర్కార్ పై బీఆర్ఎస్ నేతలు కుట్ర పన్నుతున్నారని ధ్వజమెత్తారు. ఫార్ములా ఈ రేస్ లో జరిగిన అవినీతిపై జరుగుతోన్న విచారణ, చర్యల నుంచి తప్పించుకోవడానికి కేటీఆర్ ఢిల్లీకి వెళ్లి అక్కడ బీజేపీ పెద్దలతో ఒప్పందం చేసుకున్నారని ఆరోపించారు. ఆ ఒప్పందం తర్వాతే మహారాష్ట్ర ఎన్నికల్లో కాంగ్రెస్ కు వ్యతిరేకంగా ఓటు వేయమని చెప్పారని విమర్శించారు. మహారాష్ట్ర ఎన్నికల్లో కాంగ్రెస్ కు వ్యతిరేకంగా ఓటు వేయమని చెప్పడం అంటే బీజేపీకి ఓటు వేయమని చెప్పడమేనన్నారు. బుధవారం సెక్రటేరియట్ లో మీడియాతో భట్టి కీలక వ్యాఖ్యలు చేశారు. ఫార్ములా ఈ రేస్ కేసులో కేటీఆర్ ......(తరువాయి 4లో)

# డబుల్ టాస్క్

- హైడ్రాకు మరిన్ని పవర్స్..
- జంట జలాశయాల బాధ్యత కూడా..
- నీటి సరఫరాకే వాటర్ బోర్డు పరిమితం
- రోజురోజుకు బలం పుంజుకుంటున్న అథారిటీ

4



# మాకు అధికారం ఉంది

- ఆక్రమణలపై నోటీసులు ఇస్తాం
- బతుకమ్మకుంటను పునరుద్ధరిస్తాం
- కూల్చివేతలపై నిర్ణయం తీసుకోలేదు
- హైడ్రా కమిషనర్ రంగనాథ్

**జనపదం, హైదరాబాద్ :**

చెరువులు, కుంటలను కబ్జా చేస్తే చర్యలు తప్పవని, హైడ్రాకు నోటీసులు ఇచ్చే అధికారం ఉందని హైడ్రా కమిషనర్ రంగనాథ్ అన్నారు. హైడ్రా నోటీసులు అక్రమణదారులకు వెళ్తూనే ఉంటాయని వెల్లడించారు. బుధవారం ఉదయం అంబర్‌పేట్‌లోని బతుకమ్మకుంట ప్రాంతంలో ఆక్రమణలకు గురైన ప్రాంతాన్నిహైడ్రా ...(తరువాయి 4లో)

# మూసీలో బీజేపీ నేతల బస..



- ఈనెల 16, 17 తేదీల్లో నది ప్రాంతాల్లో నిద్రకు ప్లాన్..
- 25 స్థలాల్లో బస చేయనున్న నేతలు
- బీజేపీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ ఎస్. ప్రకాశ్ రెడ్డి

జనపదం, హైదరాబా సిటీ:
బీజేపీ రాష్ట్ర శాఖ తరపున ఈనెల 16 నుంచి 17వ తేదీ వరకు పార్టీ నాయకులందరూ మూసీ పరివాహక ప్రాంతంలో బస చేస్తారని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ ఎస్. ప్రకాశ్ రెడ్డి తెలిపారు. మూసీ పరివాహక ప్రాంతంలోని సుమారు 25 స్థలాల్లో బీజేపీ నేతలు బస చేస్తారని ఆయన వెల్లడించారు. ఈ మేరకు గురువారం నాంపల్లి బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో ప్రకాశ్ రెడ్డి మాట్లాడారు.. "దమ్ముంటే మూసీ పరివాహక ప్రాంతాల్లో పడుకోవాలని " సీఎం రేవంత్ రెడ్డి విసిరిన సవాల్ ను బీజేపీ రాష్ట్ర శాఖ స్వీకరించిందన్నారు. ఆ మేరకు బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి తో పాటు పార్లమెంటు సభ్యులు, ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, ముఖ్య నాయకులందరూ పాల్గొంటారని ఆయన తెలిపారు. మొత్తం మూడు పార్లమెంట్ నియోజకవర్గాల పరిధిలోని 13 అసెంబ్లీ నియోజకవర్గాలలో సుమారు 25 ప్రాంతాల్లో 16వ తేదీ సాయంత్రం నుంచి 17వ తేదీ ఉదయం వరకు మూసీ పరివాహక ప్రాంత ప్రజలతో కలిసి భోజనం చేసి బస చేస్తారని ఆయన వివరించారు. మూసీ ప్రక్షాళన పేరుతో ఇండ్లు కూలగొడుతున్న పేదలపక్షాన తమ పోరాటాన్ని మరింత ఉధృతం చేయడం కోసం ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ప్రకాశ్ రెడ్డి వెల్లడించారు.



# కోసి.. పూడ్చేసి..

- ప్రియురాలిని చంపి ముక్కలు చేసి పూడ్చిపెట్టిన ప్రియుడు
- భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఘటన..
- పోలీసుల అదుపులో నిందితుడు..
- ఆర్థిక లావాదేవీలే కారణమా..?

2

# అంతిమ లక్ష్యం ఆయనే...?

## టార్గెట్ కేటీఆర్..

- అన్ని దారులు అరెస్ట్ దిశగానే..?
- లగచర్ల ఘటనలో పేరు ప్రస్తావన..
- ఇప్పటికే మాజీ ఎమ్మెల్యే పట్నం అరెస్ట్..
- మరింత మందిపై నిఘా ఉంచామన్న ఐజీ
- బాధ్యుల జాబితా పెరిగే అవకాశం..
- త్వరలోనే మరిన్ని అరెస్టు లుంటాయనే సంకేతాలు..

**జనపదం, బ్యూరో:** రాష్ట్రంలో రాజకీయాలు రోజుకో మలుపు తిరుగుతున్నాయి. ప్రతిపక్షపార్టీ బీఆర్ఎస్, అధికార పార్టీ కాంగ్రెస్ మధ్య జగడం ముదురుతున్నది. అవకాశం కోసం అన్నట్టుగా ఏ చిన్నది దొరికినా ఎవరికి వారుగా మలుచుకోవడానికి తీవ్రంగా శ్రమిస్తున్నారు. సర్కార్ ను ఇరకాటంలో పెట్టడానికి ప్రతిపక్ష నేతలు పావులు కదుపుతుంటే, ఉన్న ఆ ఇద్దరుముగ్గురిని నిలువరిస్తే ఇక ప్రభుత్వానికి వచ్చిన ఢోకా లేదని హస్తం కాచుక్కూర్చుంది. ఒకే విషయాన్ని రెండు కోణాల్లో చూస్తున్నట్టుగా



ప్రభుత్వ పెద్దలు చేస్తున్న పని ప్రజోపయోగం కంటే ప్రైవేట్ పరమే అని ప్రతిపక్షం ఎడగడుతుండగా, తామేది చేసినా మోకాలడ్డడానికి యత్నిస్తున్నది వీళ్లు విమర్శిస్తున్నారు. ఒకరిపై ఒకరు దుమ్మెత్తిపోసుకుంటూ పాలనను మాత్రం గాలికొదిలేసినట్టే అనే చెడ్డపేరును మాత్రం సర్కార్ మూటగట్టుకుంటున్నది విమర్శకులు పేర్కొంటున్నారు.

### కేటీఆర్ కోసమేనా..?

రాష్ట్ర ప్రభుత్వం కేటీఆర్ కోసం అన్ని మార్గాలు వెతుకుతున్నదని బీఆర్ఎస్ శ్రేణులు పేర్కొంటుండడం తీవ్ర చర్చకు దారి తీసింది. ఆ మాటకొస్తే తనను ఎప్పుడైనా అరెస్ట్ చేయడానికి కుట్ర జరుగుతోందని, ఎవ్వరూ అధైర్యపడొద్దని, స్వయంగా కేటీఆట్ పేర్కొనడం కూడా ఆలోచన రేకెత్తిస్తోంది. జైలులో యోగా, మెడిటేషన్ చేసి స్లిమ్ అవుతానని, బయటకొచ్చి ప్రభుత్వంపై పడి ఎండగడతానని కేటీఆర్ మాటలతో ఎన్నో అనుమానాలకు తావిస్తున్నది. జరుగుతున్న పరిణామాలు కూడా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అరెస్ట్ ఖాయమా..? లగచర్ల ఘటనలో ఆయన పేరు ప్రస్తావనకు రావడంతో రాష్ట్ర సర్కార్ ఆ దిశగా అడుగులు వేస్తున్నదా..? అనేలా ఆలోచనను మలుపు తిప్పుతున్నది. మొన్న జన్వాడ , నిన్న మూసీ వంటి వాటి విషయంలో తృటిలో తప్పించుకున్నట్టగా భావిస్తున్న రాష్ట్ర సర్కార్ ఈ విడత లగచర్లతో మూసేయాలనే ఆలోచన, గట్టి పట్టుదలతో ఉన్నట్టుగా అనిపిస్తోంది.

### ఎండగట్టడమే కారణమా..?

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఢిల్లీ వేదికగా అమృత్ లోని అవినీతిని ఎండగట్టడానికి చేసిన యత్నం కూడా రాష్ట్ర సర్కార్ కు మింగుడుపడని వ్యవహారంగా మారింది. దేశవ్యాప్తంగా తమను బజారుకీడ్చే పనిలో దిగిన ఆయనకు ఎలాగైనా బ్రేకులు వేయాలనే ఆలోచన రాష్ట్ర ప్రభుత్వానికి రావడం సహజమే. అందులో భాగంగానే లగచర్ల కుట్రలో ఆయన కూడా కీలకంగా ఉన్నట్టుగా పోలీసులు పేర్కొనడంతో ఏదో జరుగబోతోందనే సంకేతాలు ఇచ్చినట్లైంది. బీఆర్ఎస్ నేతను అష్టదిగ్బంధనం చేసి మూయాలనే ఆలోచన ఉన్నట్టుగా తెలుస్తోందని పార్టీ శ్రేణులు విమర్శిస్తుండగా, బాధ్యులైన వారిని ఎప్పటి వదలమని, అందులో పక్షపాతం అనే మాటే లేదని సర్కార్ పెద్దలు పేర్కొంటున్నారు. ఏదిఏమైనా లగచర్ల ఎపిసోడ్ రోజుకో మలుపు తిరుగుతుండడం కేటీఆర్ మెడకు ఉచ్చు బిగుసుకోవడం చూస్తుంటే ఏ క్షణమైనా అరెస్ట్ జరిగే అవకాశాలు లేకపోలేదనేది స్పష్టంగా కనిపిస్తున్నది.

---

# మాజీ ఎమ్మెల్యే పట్నం అరెస్ట్

- ఉదయమే అదుపులోకి తీసుకున్న పోలీసులు
- వికారాబాద్ కలెక్టర్‌పై దాడి కేసు ఉదంతం
- ప్రధాన నిందితులతో సంబంధాలు
- కోర్టులో హాజరు.. 14 రోజుల రిమాండ్..
- రిపోర్ట్ లో కేటీఆర్ పేరు ప్రస్తావన..



**జనపదం, బ్యూరో:** బీఆర్ఎస్ నేత, కొడంగల్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి బుధవారం ఉదయం అరెస్ట్ అయ్యారు. వికారాబాద్ జిల్లా కలెక్టర్ పై దాడి కేసులో పట్నం నరేందర్ రెడ్డిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. బుధవారం ఉదయం హైదరాబాదులోని కేబీఆర్ పార్క్ లో మార్నింగ్ వాక్ చేస్తుండగా ఆయనను అదుపులోకి తీసుకున్నారు. దాడి ఘటనలో బీఆర్ఎస్ నేతలే స్థానికులను రెచ్చగొట్టి కలెక్టర్ పై దాడి చేయించారని పోలీసుల ప్రాథమిక విచారణలో తేలింది. ఈ క్రమంలోనే దాడిలో పాల్గొన్న నిందితుల్లో ప్రధాన నిందితుడిగా భావిస్తున్న సురేష్ అనే వ్యక్తి మాజీ ఎమ్మెల్యే నరేందర్ రెడ్డితో ఎక్కువసార్లు ఫోన్ మాట్లాడినట్టు పోలీసులు గుర్తించారు. ఈ నేపథ్యంలో ఆయనను విచారించేందుకు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం ఆయనను వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో రెండు గంటల పాటు విచారణ చేశారు. తరువాత ఐజీ సత్యనారాయణ సైతం మరో గంటన్నర పాటు నరేందర్ రెడ్డిని విచారించారు. తదనంతరం నరేందర్ రెడ్డిని పరిగి పీఎస్ కు తరలించారు. అక్కడి నుంచి కొడంగల్ కోర్టులో ప్రవేశ పెట్టారు. కోర్టు ఆయనకు ఈ నెల 27వ తేదీ వరకు ( 14 రోజుల) రిమాండ్ విధించింది. కాగా, అధికారులపై దాడి ఘటనలో ప్రధాన నిందితుడు సురేష్ పరారీలో ఉన్నాడు. ఆయన నరేందర్ రెడ్డికి ప్రధాన అనుచరుడు కావడం విశే షం. దాడి ఘటన నుండి ఇప్పటివరకు పరారీలోనే ఉన్నాడు. అతని కోసం పోలీస్ ప్రత్యేక బృందాలు గా లిస్తున్నాయి. దాడి జరిగిన కొన్ని గంటలకు ముం దే పట్నం నరేందర్ రెడ్డితో సురేష్ దాదాపు 42 సార్లు మాట్లాడినట్లు గుర్తించారు. సురేష్‌తో మా ట్లాడుతూ ఆరు సార్లు కేటీఆర్‌తో కూడా ఫోన్‌లో మాట్లాడినట్లు నరేందర్ రెడ్డిపై ఆరోపణలు ఉన్నా యి. దీనిపై పోలీసులు విచారణ జరుపుతున్నారు. ఈ కేసులో మొదట దాదాపు 60 మంది రైతులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ప్రాథమిక విచారణ అనంతరం 50 మందిని రైతులను వదిలేసిన పోలీసులు 16 మందిని రిమాండ్ కు తరలించారు. అధికారులపై దాడిని ప్రభుత్వం సీరియస్ గా తీసుకుంది. ఈ క్రమంలో పోలీసులు బుధవారం పట్నం నరేందర్ రెడ్డిని, ప్రధాన నిందితుడు సురేశ్ సోదరుడు సహా నలుగుర్ని అరెస్ట్ చేసి విచారణ చేపట్టారు.

### కేటీఆర్ పేరు..

పట్నం నరేందర్‌రెడ్డి రిమాండ్ రిపోర్ట్లో పలు కీలక అంశాలు వెల్లడయ్యాయి. పట్నం నరేందర్‌రెడ్డి రిమాండ్ రిపోర్ట్ లో కేటీఆర్ పేరు ప్రధానంగా ప్రస్తావించారు. ప్రభుత్వాన్ని అస్థిర పరిచేకుట్రలో కేటీఆర్‌తో పాటు, ఇతరుల ఆదేశాలున్నట్టు పోలీసులు తేల్చారు. రైతులను ఉద్దేశపూర్వకంగా రెచ్చగొట్టారని, అనుచరుడు భోగమోని సురేష్ ద్వారా ప్రభావితం చేశారని, కొందరికి డబ్బులు ఇచ్చి దాడికి ఉసిగొల్పారని రిమాండ్ రిపోర్ట్లో పేర్కొన్నారు. అంతేకాకుండా అధికారులను చంపినా పర్వాలేదని రైతులకు పట్నం నరేందర్‌రెడ్డి చెప్పినట్లు పోలీసుల రిపోర్ట్లో వెల్లడించారు. ఈ సందర్భంగా లగచర్ల ఘటనపై రిమాండ్ రిపోర్టులో పోలీసుల కీలక అంశాలు వెల్లడించారు. ఇప్పటి వరకు 16 మందిని అరెస్టు చేసినట్లు వెల్లడించిన పోలీసులు అభిప్రాయ సేకరణ కోసం వచ్చిన కలెక్టర్ సహా ఇతర అధికారులపై కొందరు కర్రలు, రాళ్లతో దాడికి పాల్పడ్డారని తెలిపారు. అదనపు కలెక్టర్ లింగయ్య నాయక్, కడా అధికారి వెంకట్‌రెడ్డిపై హత్యాయత్నం చేశారన్నారు. సురేష్ అనే వ్యక్తి అధికారులను గ్రామంలోకి తీసుకువెళ్లాడన్న పోలీసులు ఇదే సమయంలో వారిపై దాడి సహా వాహనాలపై రాళ్లు విసిరి ధ్వంసం చేశారన్నారు. ఘటనపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు వివరించిన పోలీసులు, దాడిలో ఉపయోగించిన రాళ్లు, కర్రలు స్వాధీనం చేసుకున్నామన్నారు. రిమాండ్ రిపోర్టులో 46 మందిని నిందితులుగా పేర్కొన్నారు. దాడిలో పాల్గొన్న వారిలో 19 మందికి భూమే లేదని ఐజీ సత్యనారాయణ తెలిపారు.

---

# ఏ1 పట్నం నరేందర్ రెడ్డి

- అరెస్టు చేసిన పోలీసులు..
- లగచర్ల ఘటనలో కీలక ఘట్టం..
- మరో ఆరుగురు సూత్రధారులుగా గుర్తించాం
- వికారాబాద్ లో మీడియా సమావేశంలో ఐజీ సత్యనారాయణ

**జనపదం, వికారాబాద్ :** అన్ని ఆధారాలతోనే కొడంగల్ మాజీ ఎమ్మెల్యే నరేందర్ రెడ్డి ను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించామని ఐజీ సత్యనారాయణ వెల్లడించారు. లగచర్ల ఘటనకు ప్రధాన సూత్రధారిగా కొడంగల్ మాజీ ఎమ్మెల్యే నరేందర్ రెడ్డి వ్యవహరించినట్లు విచారణలో వెల్లడైందని అందుకే ఈ కేసులో ఆయనను ఏ-1 చేర్చినట్లు తెలిపారు. వికారాబాద్ కలెక్టరేట్లో 'మీడియా'తో మాట్లాడుతూ ఈ కేసు వివరాలు తెలిపారు. లగచర్ల ఘటనలో ఇప్పటివరకు మొత్తం 47 మందిని గుర్తించామన్నారు. ఇంకా చాలామందిని గుర్తించాల్సి ఉంది అని అన్నారు. అదుపులోకి తీసుకున్న వారిలో 21 మందిని రిమాండ్ కు తరలించామని, మిగతా వాళ్ల కోసం నాలుగు టీంలతో గాలిస్తున్నామని చెప్పారు. విట్టల్, దేవదాస్, గోపాల్ నాయక్, సురేష్, రాజు, విజయ్ ప్రధాన సూత్రధారులుగా విచారణలో గుర్తించినట్లు వివరించారు. దాడి ఘటనలో పాల్గొన్న వారిలో 42 మంది పోలీస్ ఇన్వెస్టిగేషన్ చేసిన తర్వాత వీళ్లలో 19 మందికి భూమి లేదని స్పష్టమైనట్లు తెలిపారు. భూసేకరణ విషయంతో ఎలాంటి సంబంధం లేకుండా 19 మంది ఈ ఘటనలో పాల్గొన్నారన్నారు. కుట్రలో భాగంగా ముందస్తు ప్రణాళికతో కలెక్టర్, ఇతర అధికారులపై దాడి చేశారు అని తెలిపారు. అతి త్వరలో అందరిని పట్టుకుంటామని ఐజీ సత్యనారాయణ వివరించారు. కాగా, దాడిలో దేవదాస్, సురేష్ కీలక పాత్ర పోషించారని ప్రకటించారు.



## రేవంత్‌ను అరెస్టు చేయాలి

- నన్నెందుకు అడ్డుకుంటారు..?
- కలెక్టర్‌ను కలిసేందుకు అపాయింట్ మెంట్ ఉంది
- ఎంపీగా పర్యటన చేయవద్దా..?
- బీజేపీ ఎంపీ డీకే అరుణ ఫైర్
- నిరసనగా రోడ్డుపై బైఠాయింపు..

**జనపదం, మహబూబ్ నగర్ :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గంలోనే శాంతిభద్రతల సమస్య వచ్చిందని ముందుగా ఆయనను అరెస్టు చేయాలని బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు, మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ డిమాండ్ చేశారు. బుధవారం కొడంగల్ నియోజకవర్గం లగచర్ల గ్రామంలో పర్యటించేందుకు డీకే అరుణ బయలుదేరారు. ఈ క్రమంలో మార్గ మధ్యలో మన్నెగూడ వద్ద ఆమెను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో పోలీసుల తీరును నిరసిస్తూ బీజేపీ కార్యకర్తలతో కలిసి ఎంపీ డీకే అరుణ రోడ్డుపై బైఠాయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తాను అపాయింట్ మెంట్ తీసుకుని వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ను కలిసేందుకు వెళ్తుంటే పోలీసులు అడ్డుకున్నారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరుడు తిరుపతి రెడ్డిని కలెక్టర్ ను కలిసేందుకు పంపించి తనను ఆపివేశారని ఆరోపించారు. ఎంపీగా తన నియోజకవర్గంలో ఎక్కడికైనా వెళ్ళే హక్కు తనకుందని అన్నారు. తామేమైనా లా అండ్ ఆర్డర్ ను బ్రేక్ చేసే పని చేశామా? అని ప్రశ్నించారు.

---

# పట్నంకు అండగా ఉంటాం..

- పోలీసులు సీఎం ప్రైవేట్ సైన్యంగా వ్యవహరిస్తున్నారు..
- కేసు చెప్పకుండా మహేందర్ రెడ్డిని అరెస్టు చేశారు..
- రేవంత్‌ది తుమ్మితే ఊడిపోయే పదవి
- అధికారం శాశ్వతం కాదు..
- పాలనపై దృష్టి పెడితే బాగుంటుంది..
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్..
- పట్నం మహేందర్ రెడ్డి కుటుంబ సభ్యులకు పరామర్శ..



**జనపదం, హైదరాబాద్ సిటీ:** కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డిని బుధవారం ఉదయం పోలీసులు మఫ్టీలో వచ్చి అక్రమంగా కిడ్నాప్ చేసి భయానక వాతావరణం సృష్టించారని, ఆయనకు ఆరోగ్యం బాగాలేదంటూ కుటుంబ సభ్యులు చెప్పినా కేసు ఏందో చెప్పకుండా అరెస్ట్ చేశారని బీఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దుయ్యబట్టారు. హైదరాబాద్ లోని జూబ్లీహిల్స్ లో పట్నం నరేందర్ రెడ్డి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను కలిసిన కేటీఆర్, ధైర్యంగా ఉండాలని పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. పోలీసులు రేవంత్ రెడ్డి ప్రైవేట్ సైన్యంలా వ్యవహరిస్తూ నిక్కృష్ట పరిస్థితిని తీసుకొచ్చారని, స్థానిక ఎంపీ డీకే అరుణ లగచర్ల గ్రామానికి వెళ్తానంటే కూడా అడ్డుకున్నారని, అదే కనీసం వార్డు మెంబర్ కూడా కాని కేవలం ముఖ్యమంత్రి అన్న అనే ఒకే అర్హత కలిగినందుకు తిరుపతి రెడ్డిని మాత్రం లగచర్ల విలేజ్ కు 300 మందితో వెళ్లనిచ్చారని దుయ్యబట్టారు. తిరుపతి రెడ్డి లగచర్లలో తన అనుచరులతో స్వైర విహారం చేస్తూ భూములు ఇస్తేనే మీ వాళ్లను విడుదల చేస్తామంటూ ఇంటింటికి వెళ్లి ప్రజలను బెదిరిస్తున్నారన్నారు. భూమిని కోల్పోతామని బాధపడుతున్న గిరిజన, దళిత, బీసీ రైతులను జైళ్లలో పెట్టి వాళ్లను కొడుతూ చిత్ర హింసలు పెట్టిన ప్రభుత్వం నీచంగా వ్యవహరిస్తోందన్నారు. ఒక ఇంట్లో మహిళ ఛాతిపై కాలితో తొక్కి ఆమె భర్తను అరెస్ట్ చేయడం ఎంత అవమానకరం అని ఆవేదన వెలిబుచ్చారు.

### ఏపీలో జరిగినట్టే అవుద్ది..

పోలీసులు నిక్కచ్చిగా డ్యూటీ చేయాలని కేటీఆర్ సూచించారు. గతంలో ఏ నియంత, అప్రజాస్వామిక పాలకుడు కూడా చేయని దుర్మార్గ వ్యవహారం రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గం కొడంగల్ లో చేస్తున్నాడన్నారు. రాష్ట్రంలో ఉన్న పోలీసులు రేవంత్ రెడ్డి కి ప్రైవేట్ సైన్యంగా పని చేస్తున్నారని, ప్రజల సొమ్ముతో జీతం తీసుకుంటున్నామన్న విషయాన్ని డీజీపీ సహా పోలీసులు గుర్తించాలన్నారు. ఏ కారణంతో మహబూబ్ నగర్ ఎంపీని వెళ్లకుండా అడ్డుకున్నారో చెప్పాలని, రేపు తాము కూడా వెళ్లడానికి సిద్ధమని తమనెలా అడ్డుకుంటారో చెప్పాలన్నారు. 144 సెక్షన్ ఉన్నా 300 మందితో తిరుపతి రెడ్డి లగచర్ల గ్రామంలోకి వెళ్లేందుకు ఎందుకు అనుమతించారని డీజీపీని ప్రశ్నించారు. ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు అతి చేస్తే పక్కనున్న ఆంధ్రప్రదేశ్ లో ఏం జరిగిందో అదే జరుగుతుందని హెచ్చరించారు. రేవంత్ రెడ్డి భూదాహ యజ్ఞంలో అతి వేషాలు వేసి అధికారులు బలిపశువులు కావొద్దన్నారు. రేవంత్ రెడ్డి అల్లుడి కోసం ఫార్మా కంపెనీ పేరిట పేదల భూములు గుంజుకోవటానికి చేస్తున్న ప్రహసనంలో ఇరుక్కోవద్దన్నారు.

### కలిసి పోరాడాల్సిందే..

రాష్ట్రంలో ఇంత అరాచకం జరుగుతుంటే ఇప్పు డు కూడా నోరు విప్పకపోతే చరిత్ర హీనులం అవుతామని కేటీఆర్ అన్నారు. బీజేపీ, కమ్యూనిస్ట్ సహా అన్ని పార్టీలు స్పందించాలని, లేదంటే ప్రజాస్వామిక తెలంగాణలో స్వేచ్ఛ లేకుండా పోతుందన్నారు. 11 నెలలుగా కొడంగల్ లో అ రాచక పాలన సాగుతోందని, కాంగ్రెస్ బెదిరింపు లకు భయపడాల్సి అవసరం లేదన్నారు. రేవంత్ రెడ్డి పదవి తుమ్మితే ఊడిపోయే ముక్కు లాటింద ని, ఢిల్లీ వాళ్లకు ఎప్పుడు కోసం వస్తే అప్పుడు ఆ యన పదవి ఊడిపోతుందన్నారు. కొడంగల్ కు సెక్యూరిటీ లేకుండా వస్తే ప్రజలు తంతారని సీ ఎం కు భయం పట్టుకుందని, సొంత నియోజకవర్గంలో కూడా తిరగలేని పరిస్థితి వచ్చిందన్నారు.

### అండగా ఉంటాం..

పట్నం నరేందర్ రెడ్డి కుటుంబానికి పార్టీ మొత్తం అండగా ఉంటుందని, పార్టీ అధినేత కేసీఆర్ ఆదేశాల మేరకు నరేందర్ రెడ్డి కుటుంబానికి భరోసా కల్పించేందుకే ఇక్కడకు వచ్చామన్నారు. ఒక్క నరేందర్ రెడ్డి మాత్రమే కాదు పేద రైతులు ఎవరినైతే అరెస్ట్ చేశారో వారందరికీ కూడా బీఆర్ఎస్ అండగా ఉంటుంది. పార్టీ నేతలమంతా లగచర్ల లకు వెళ్లి వారికి భరోసా ఇస్తాం అన్నారు. తాము వెళ్లకుండా ఎలా అడ్డుకుంటారో చూస్తామని, రాష్ట్రంలో పోలీసులు ఎందుకు సెలెక్టివ్ రూల్స్ పాటిస్తున్నారో చెప్పాలన్నారు. అరెస్ట్ చేసిన రైతులను పోలీసులు చిత్ర హింసలు పెట్టారని, వారికి మెడికల్ ఎగ్జామినేషన్ చేయించాలని డిమాండ్ చేశారు. రైతులను కొట్టిన ఘటనపై జాతీయ మానవ హక్కుల కమిషన్, ఎస్టీ కమిషన్ వద్దకు వెళ్లి ఫిర్యాదు చేస్తామన్నారు.

### కొద్ది రోజులే..

ఈ కష్టాలు, ఇబ్బందులు కొన్ని రోజులు మాత్రమేనని, పదవి శాశ్వతం అనుకోని రేవంత్ రెడ్డి అరాచకాలకు పాల్పడుతున్నాడని దుయ్యబట్టారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అరాచకాలకు మనమే అడ్డుకట్ట వేయాలని, వారి తరపున న్యాయ పోరాటం చేస్తామని భరోసా కల్పించారు. డీజీపీ, పోలీసులు, ఆల్ ఇండియా సర్వీస్ అధికారులు ప్రభుత్వం చేపట్టినట్లు ఇష్టానుసారంగా వ్యవహరించొద్దని, . చట్ట ప్రకారం రూల్స్ కు అనుగుణంగా పనిచేయాలన్నారు. మీడియా కూడా పీడితుల బాధలను చూపించాలని విన్నవించారు. రేవంత్ రెడ్డి సోదరుడు తిరుపతి రెడ్డి మాత్రం తన్ని మరీ భూములు తీసుకుంటామని బెదిరించాడని, ఆ ఆడియో కూడా ఉందన్నారు. కలెక్టరేమో దాడి జరగలేదంటుంటే., పోలీసులు, ప్రభుత్వం మాత్రం దాడి జరిగిందనడం విడ్డూరంగా ఉందని, ఈ విషయంలో ప్రభుత్వానికే స్పష్టత లేదన్నారు. డిస్ట్రిక్ మెజిస్ట్రేట్ కూడా అయిన కలెక్టర్ మాట్లాడిన దానికి భిన్నంగా కాంగ్రెస్ నాయకులు, పోలీసులు మాట్లాడుతున్నారని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

---

# ఎవరినీ వదిలిపెట్టం

- కలెక్టర్ పై దాడి వెనక కేటీఆర్ హస్తం
- ప్రభుత్వంపై ఉద్దేశపూర్వకంగా బీఆర్ఎస్ కుట్రలు
- ఆర్ ఓ ఆర్ చట్టానికి తుది మెరుగులు దిద్దుతున్నాం
- త్వరలోనే ఇందిరమ్మ లబ్ధిదారుల ఎంపిక
- ముఖాముఖిలో మంత్రి పొంగులేటి

**జనపదం, హైదరాబాద్ సిటీ:** వికారాబాద్ జిల్లా లగచర్లలో కలెక్టర్ ప్రతీక్‌జైన్, అధికారులపై దాడి ఘటనకు బాధ్యులైన ఎవరినీ వదిలిపెట్టే ప్రసక్తేలేదని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. దాడి వెనక కేటీఆర్ హస్తముందని ఆరోపించిన ఆయన దాడికి పాల్పడిన వారిని గుర్తించి త్వరలోనే మీడియా ముందుకు తీసుకువస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై కొంతమంది కుట్రలు చేస్తున్నారని, అలాంటి వారి ఆగడాలు ఏ మాత్రం సాగవని హెచ్చరించారు. బుధవారం గాంధీభవన్ లో మంత్రి మీడియాతో మాట్లాడారు. ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిందన్నారు. ప్రతిపక్షాలు ధర్నాలు, నిరసనలు చేయాల్సిన అవసరం లేదని సూచించారు. అధికారంలో ఉన్నప్పుడు అన్నదాతలను జైళ్లలో పెట్టిన వారు ఇప్పుడు పచ్చ కండువా వేసుకుని వారి వద్దకే వెళ్లి మద్దతు ఇస్తున్నామని చెబుతున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ హయాం లో రైతన్నలను జైళ్లలో పెట్టి ఇప్పుడు ధర్నాలు, నిరాహార దీక్షలు, పోరాటాలు అంటూ వారిని మోసం చేస్తున్నారన్నారు. ధరణి చట్టంతో అనేక ఇబ్బందులు పడ్డామని రైతులు, భూ యజమానులు చెప్పిన విషయం గుర్తు లేదా? అని మంత్రి ప్రశ్నించారు. ఇందిరమ్మ ఇళ్లు అంటే ఇందిరమ్మ రాజ్యమనీ అర్హులైన ప్రతి పేదవాడికీ ఇల్లు ఇచ్చే కార్యక్రమం ప్రారంభించామన్నారు. నేడు అత్యధికంగా వాటికి సంబంధించిన అర్జీలే వచ్చాయని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ డబుల్ బెడ్ రూమ్‌ల ఆశ పెట్టి గత ఎన్నికల్లో గెలిచిందన్న మంత్రి వాటిని ఇంతవరకూ కట్టించలేదని ఆరోపించారు. రాష్ట్రంలో పేద ప్రజలకు 24 లక్షల ఇళ్లు కట్టిస్తామని తాము చెప్పామని, ఇచ్చిన మాట ప్రకారం గ్రామ సభలు నిర్వహించి లబ్ధిదారులను ఎంపిక చేస్తామన్నారు. లబ్ధిదారులు నాలుగు వందల చదరపు అడుగుల ఇల్లు కట్టుకోవాల్సి ఉంటుందని, మొదటి విడతలో స్థలం ఉన్న వారికి నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం డబ్బు ఇస్తుందని, విడతల వారీగా రూ.5 లక్షలు ఇంటి నిర్మాణానికి ఇస్తామన్నారు. ఇంటిని మహిళా యజమాని పేరిట ఇవ్వాలనేది కాంగ్రెస్ లక్ష్యమని, అసెంబ్లీ సాక్షిగా దేశానికే రోల్ మోడల్‌గా ఉండే కొత్త ఆర్‌ఓఆర్ చట్టం తీసుకువస్తామని ప్రకటించారు. ధరణిని విదేశీ సంస్థలకు బీఆర్ఎస్ తాకట్టు పెట్టిందని, దానిని నెల కిందటే విడిపించామని, త్వరలో ఉద్యోగాల నియామకాలకు ఇచ్చిన మాట ప్రకారం భర్తీ చేస్తామని ప్రకటించారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ ఇబ్బందుల్లో ఉన్న మాట వాస్తవమేననీ అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా సాగుతున్నామన్నారు. రాష్ట్రంలో పండిన చివరి ధాన్యం గింజ వరకూ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని హామీ ఇచ్చారు.



ముఖాముఖి కార్యక్రమంలో కొందరు నిరుద్యోగులు కూడా తన వద్దకు వచ్చారన్న మంత్రి పొంగులేటి గడిచిన 11 నెలలో 56 వేల ఉద్యోగాలు ఇచ్చామన్నారు. మరిన్ని ఉద్యోగాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తామన్నారు. ఇప్పటికే గ్రూప్ 1 నుంచి గ్రూప్ 4 వరకు పరీక్షలు పూర్తయ్యాయని, వాటి ఫలితాల్ని ప్రకటించి, ఉద్యోగ భర్తీలు చేయనున్నట్లు వెల్లడించారు. అర్హులైన కొంత మంది రైతులకు రుణమాఫీ కొంత పెండింగ్ ఉందన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో మోసం జరగదని అందరికీ న్యాయం చేస్తామని ప్రకటించారు.

### కొత్త ఆర్‌ఓఆర్‌కు తుది మెరుగులు..

గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో భూముల కుంభకోణాలు జరిగాయని ఆరోపించిన మంత్రి పొంగులేటి.. ప్రస్తుత సమస్యల్ని పరిష్కరించేందుకు ప్రత్యేకంగా ఆర్‌ఓఆర్ 2024కు తుది మెరుగులు దిద్దుతున్నట్లు ప్రకటించారు. రానున్న కొద్ది రోజుల్లోనే దేశానికి ఆదర్శంగా ఉండేలా కొత్త ఆర్‌ఓఆర్ చట్టాన్ని తీసుకువస్తామని తెలిపారు. ఇందుకోసం రాష్ట్రంలోని మేధావులు, నిపుణుల సలహాలు తీసుకున్నట్లు ప్రకటించిన మంత్రి పొంగులేటి..ప్రతిపక్ష పార్టీల్లోని నాయకులు అందించిన మంచి సూచనలను కూడా పరిగణలోకి తీసుకున్నట్లు తెలిపారు.

---

# ముందస్తు ప్లానే..

## ప్రణాళిక ప్రకారమే వేదిక మార్పు

### మొత్తం 46 మంది నిందితులు.. 16 మంది అరెస్ట్

### లగచర్ల రిమాండ్ రిపోర్ట్ లో కీలక అంశాలు

**జనపదం, వికారాబాద్:** వికారాబాద్ కలెక్టర్‌పై దాడి ఘటన పక్కా ప్లాన్ ప్రకారమే జరిగింది. ఇందులో భాగంగానే ముందుగానే రాళ్లు, కర్రలు,కారం పొడిని సిద్ధం చేసుకుని దాడికి పాల్పడినట్లుగా రిమాండ్ రిపోర్టులో పోలీసులు వెల్లడించారు. అధికారులు వచ్చిన వెంటనే దాడి చేయాలని ప్రధాన నిందితుడు సురేష్ ప్రణాళిక సిద్ధం చేసినట్లు రిపోర్ట్‌లో తేల్చారు . దీంతో దాడికి పాల్పడ్డ నిందితులపై సెక్షన్ పోలీసులు 61(2),191 (2)(3), 132,109,121(1),126 (2),324(4)రెడ్ విత్ 190, సెక్షన్ 3PDPP యాక్ట్, సెక్షన్ 128 బీఎన్ఎస్ఎస్ కింద కేసులు నమోదు చేశారు.



### 46 మంది నిందితులు..

లగచర్ల ఘటన కేసులో 46 మందిని నిందితులుగా పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే అనుచరుడు సురేష్ పేరును ప్రస్తావించారు. దాడి చేసిన 46 మందిని గుర్తించి, వాళ్లపై వివిధ సెక్షన్-3 కింద కేసులు నమోదు చేశారు. 16 మందిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. పరారీలో ప్రధాన నిందితుడు సురేష్‌తో పాటు మరో 29 మంది ఉన్నారు. భోగముని సురేష్‌రాజ్ కలెక్టర్ వద్దకు వచ్చి సమావేశానికి రైతులు ఎవరూ రారని, మీరే మా గ్రామానికి రావాలని కోరాడు. దీంతో అధికారులు అంతా లగచర్ల గ్రామానికి చేరుకున్నారు. ప్రజాభిప్రాయం కోసం గ్రామంలోకి వెళ్ళిన అధికారులపై ఉద్దేశ పూర్వకం గానే దాడి చేశారని రిమాండ్ రిపోర్ట్‌లో పేర్కొన్నారు. ప్రజాభిప్రాయ సేకరణ కోసం అడిషనల్ కలెక్టర్ లింగనాయక్, ఇంచార్జ్ కలెక్టర్ ఉమాశంకర్, దుద్యాల్ తహసిల్దార్ కిషన్ నాయక్ జయకుమార్ కొడంగల్ తహసీల్దార్ విజయనాయక్ వెళ్లారు. ఆ తర్వాత వికారాబాద్ కలెక్టర్ ప్రతీక్ జైన్, స్పెషల్ ఆఫీసర్ వెంకట్‌రెడ్డి సమావేశానికి వచ్చారు. రైతులతో అధికారులు మాట్లాడటానికి ప్రయత్నిస్తుండగా ఒకేసారి మెరుపు దాడి చేశారు. రాళ్లు, కర్రలతో అధికారులను వెంబడించి మరీ దాడి చేశారు. కలెక్టర్ వాహనాన్ని అడ్డగించి పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ రాళ్లు విసిరి ఆపై దాడికి దిగారు. కడ ఆఫీసర్‌పై మూకుమ్మడిగా రాళ్లు, కర్రలు దాడి చేశారు. ఆ తర్వాత కారంపొడితో విసిరారు. తప్పించుకున్న ఆ అధికారి, స్థానిక ప్రైమరీ స్కూల్‌లో తల దాచుకున్నారు. స్కూల్లోకి చొరబడి దాడి చేసేందుకు ప్రయత్నించగా పోలీసులు కాపాడారు. అడిషనల్ కలెక్టర్, కడ స్పెషల్ ఆఫీసర్‌పై హత్యాయత్నం చేశారు. దాడిలో అధికారులు, పోలీసులకు తీవ్ర గాయాలయ్యాయి. వాహనాలు ధ్వంసం అయ్యాయి. ఈ విషయాలన్నింటినీ రిపోర్ట్ లో పోలీసులు వెల్లడించారు.

---

# ధాన్యం దళారుల పాలు

## మాజీ మంత్రి హరీశ్ రావు

**జనపదం, నల్లగొండ:** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి నిర్లక్ష్యం వల్ల ధాన్యం దళారుల పాలైందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. నల్గొండ జిల్లా మునుగోడు నియోజకవర్గం మర్రిగూడ మండల కేంద్రంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని హరీశ్‌రావు పరిశీలించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. గతేడాది నల్గొండ జిల్లాలో నాలుగు లక్షల ఎకరాల్లో వరి సాగు జరిగితే ఈ సంవత్సరం కృష్ణా నదిలో పుష్కలంగా నీళ్లు రావడం వల్ల ఐదున్నర లక్షల ఎకరాల్లో వరి సాగు జరిగింది. సాగు పెరిగిన కారణంగా నల్గొండ జిల్లాలో ఏడున్నర మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని ప్రభుత్వం అంచనా వేసింది. రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల మూడు లక్షల మెట్రిక్ టన్నులు కూడా



కొనుగోలు చేసే పరిస్థితి నల్గొండ జిల్లాలో లేదు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ధాన్యం దళారుల పాలయిందని హరీశ్‌రావు పేర్కొన్నారు. సకాలంలో కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయలేక, గన్నీ బస్తాలు అందించలేక రైతులను ఇబ్బంది పెడుతున్నారు. రైతులు రూ .1800లకు క్వింటాల్ చొప్పున దళారులకు అమ్ముకునే పరిస్థితి ఏర్పడింది. మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో ముఖ్యమంత్రి మద్దతు ధరతో పాటు రూ. 500 బోనస్ ఇస్తున్నామని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని అడుగుతున్నానని, ఎన్నికల ముందు బాండ్ పేపర్ రాసి రైతులకు 500 బోనస్, 15000 రైతుబంధు ఇస్తానని చెప్పి మాట తప్పవా లేదా? రైతుల వడ్ల లోడ్ ఎత్తమంటే మహారాష్ట్రకు నోట్ల కట్టల లోడ్ ఎత్తుతున్నాడు ముఖ్యమంత్రి. నల్గొండ జిల్లాలో 9,000 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేస్తే, రూ.200 కోట్లు రైతులకు చెల్లించాల్సి ఉంటే అందులో రూ. 50 కోట్లు మాత్రమే చెల్లించారు. రైతులకు సకాలంలో డబ్బులు అందించే పరిస్థితిలో ప్రభుత్వం లేదని హరీశ్‌రావు తెలిపారు. వడ్లకు మద్దతుధర వస్తలేదని రైతులు మిర్యాలగూడలో రాస్తారోకో చేసిన పరిస్థితి. కొన్న వడ్లకు కూడా విపరీతంగా తరుగు పెట్టి రైతులను తీవ్ర ఇబ్బంది పెడుతోందనవారు. నిన్న జగిత్యాల జిల్లా పర్యటనలో అక్కడి రైతులని అడిగితే ఒక కిలో సన్నవడ్లు కూడా కొనలేదని చెప్పారు. ఇప్పటివరకు నల్గొండ జిల్లాలో కూడా ఒక కిలో సన్న వడ్లను కొనలేదు. సన్న వడ్లను కొనే వ్యవస్థ ఏర్పాటు చేయడంలో ప్రభుత్వ విఫలమైందని హరీశ్‌రావు ధ్వజమెత్తారు.

---

## రాఘవాపురం - రామగుండం మధ్య రైల్వేలైన్ పునరుద్ధరణ

**జనపదం, పెద్దపల్లి:** జిల్లాలోని రాఘవాపురం – రామగుండం మధ్య రైల్వేలైన్ పునరుద్ధరణ పనులు యుద్ధ ప్రాతిపదికన సాగుతున్నాయి. బుధవారం రాత్రి అప్‌లైన్‌ను దక్షిణ మధ్య రైల్వే అందుబాటులోకి తీసుకువచ్చింది. రాఘవపురం – రామగుండం మధ్య గూడ్స్ రైలును అధికారులు విజయవంతంగా నడిపించారు. ఘటన జరిగిన దాదాపు 23 గంటల తర్వాత రైలు వెళ్లింది. అర్ధరాత్రి వరకు డౌన్ మార్గం సైతం అందుబాటులోకి తీసుకువచ్చేందుకు సిబ్బంది కృషి చేస్తున్నారు. పెద్దపల్లి జిల్లాలో మంగళవారం రాత్రి గూడ్స్ రైలు పట్టాలు తప్పిన విషయం తెలిసిందే. పెద్దపల్లి –రామగుండం మధ్య రాఘవాపూర్ మధ్య గూడ్స్ రైలు బోల్తాపడింది.

# సబ్ ప్లాన్ నిధులు సక్రమంగా వినియోగించాలి

- అన్ని విభాగాల్లో ఆర్వోఆర్ అమలు చేయాలి
- కేసుల పరిష్కారానికి త్వరితగతిన చర్యలు తీసుకోవాలి
- రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య
- మహబూబాబాద్ లో జిల్లా అధికారులతో సమీక్ష




**జనపదం, కేసముద్రం :** ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను సక్రమంగా వినియోగించాలని, ఉద్యోగుల పదోన్నతుల్లో ఆర్వోఆర్ విధానం పాటించాలని తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. ఎస్సీ ఎస్టీ కేసుల పరిష్కారంలో అధికారులు సత్వర చర్యలు తీసుకోవాలని, 15 రోజుల్లో పరిష్కరించి వాటి నివేదిక అందజేయాలని ఆయన సూచించారు. బుధవారం మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో భూ, అట్రాసిటీ సమస్యలు, రెవెన్యూ, పోలీస్, సాంఘిక సంక్షేమ, పంచాయతీరాజ్, డీఆర్డీవో, జెడ్పీ, ట్రైబల్ వెల్ఫేర్, సంక్షేమ గృహాల శాఖల మున్సిపల్, వైద్య, ఆరోగ్యశాఖ, విద్యాశాఖ, స్త్రీ శిశు సంక్షేమ, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అంతకుముందు కాన్ఫరెన్స్ హాల్ లో ప్రజా కవి కాళోజీ నారాయణరావు వర్ధంతి సందర్భంగా కాళోజీ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూల మాలవేసి నివాళులర్పించారు. కాగా, కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్యకు కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ మొక్కను అందజేసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా పరిధిలో నమోదైన అట్రాసిటీ కేసులు, వాటి పురోగతి వివరాలను ఎస్పీ, కమిషన్ ఛైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు. అదేవిధంగా జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన పలు భూ సమస్యలు, అట్రాసిటీ కేసుల గురించిన వివరాలను ఛైర్మన్ దృష్టికి తీసుకువెళ్లారు. భూ సమస్యలు, అట్రాసిటీ కేసుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కమిటీ సభ్యులు ఛైర్మన్ ను కోరారు. భూ వివాదాలకు సంబంధించిన కేసులు, అట్రాసిటీ కేసుల పరిష్కారం ఎన్ని రోజుల్లో జరుగుతుందని తొర్రూరు మహబూబాబాద్, ఆర్డీవోలు, గణేష్ కృష్ణవేణి, పోలీస్ అధికారులను ఛైర్మన్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ కేసుల పరిష్కారానికి త్వరితగతిన చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో దళితుల భూమి సమస్యకు సంబంధించి వారం రోజుల్లో నివేదిక ను తమకు అందజేయాలన్నారు. ప్రతి మూడు నెలలకోసారి జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశాలను తప్పనిసరిగా నిర్వహించాలన్నారు. సివిల్ రైట్స్ డే నిర్వహణకు సంబంధించి సంవత్సర కాలానికి తహసీల్దార్, ఎస్సై కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలన్నారు. ఎస్సీ ఎస్టీ కేసుల బాధితులకు పరిహారం అందే విధంగా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్తానన్నారు. బాధిత ఎస్సీ, ఎస్టీలకు కమిషన్ అండగా నిలుస్తుందన్నారు. వివిధ పోటీ పరీక్షలకు సన్నద్ధం అయ్యేందుకు ఎస్సీ, ఎస్టీ స్టడీ సర్కిల్స్ లో నెలకొన్న సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామన్నారు. మస్ చార్జీలు పెంచినందుకు ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. అట్రాసిటీ కేసులు పెండింగ్లో ఉండకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్ మాట్లాడుతూ జిల్లాలో నమోదైన కేసులపై తహసీల్దార్ల నుంచి ప్రాథమిక నివేదికలు అందాయని, వాటిపై 15 రోజులలో సమగ్ర నివేదికను కమిషన్ కు అందజేస్తామని, జిల్లాస్థాయిలో వసతి గృహాల నిర్వహణ, విద్యా, వైద్యం అన్ని విభాగాలకు సంబంధించి ప్రత్యేక చర్యలు తీసుకుంటూ, ఎస్సీ,ఎస్టీల సంక్షేమం కోసం ప్రభుత్వం సూచనల మేరకు అన్ని చర్యలు తీసుకుంటామని, ఎస్సీ,ఎస్టీ కేసుల పరిష్కారం తదితర అంశాలకు సంబంధించి వెంటనే చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో, తొర్రూరు, మహబూబాబాద్ ఆర్డీవోలు గణేష్, కృష్ణవేణి, రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు నునావత్ రాంబాబు నాయక్, కొంకటి లక్ష్మీనారాయణ, జిల్లా విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సభ్యులు గుండాల నరసయ్య, కే.సంజీవరావు, పి.సుధాకర్, గుగులోతు కిషన్ నాయక్, పి.అశోక్ కుమార్, అడిషనల్ ఎస్పీ చెన్నయ్య, జెడ్పీ సీఈవో పురుషోత్తం, డీఆర్డీవో మధుసుదన్ రాజు, డీసీవో వెంకటేశ్వర్లు, డీహెచ్ఓ మరియన్న, సీపీవో సుబ్బారావు, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ నరసింహస్వామి, డీపీవో హరిప్రసాద్, వివిధ శాఖల అధికారులు, తహసీల్దార్లు, ఎస్సీ, ఎస్టీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.



## కాచిగూడ రైల్వే స్టేషన్ లో జన ఔషధి

### రిమోట్ వీడియో లింక్ ద్వారా ప్రారంభించిన ప్రధాని మోడీ

**జనపదం, కాచిగూడ :** కాచిగూడ రైల్వే స్టేషన్ లో జన ఔషధి కేంద్రాన్ని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రారంభించారు. ఈ మేరకు బుధవారం రిమోట్ వీడియో లింక్ ద్వారా కాచిగూడ రైల్వే స్టేషన్ తో సహా దేశ వ్యాప్తంగా 18 ప్రదేశాల్లో ప్రధాని మోడీ భారతీయ జన ఔషధి కేంద్రాలను ప్రారంభించారు. అనంతరం బీహార్ లోని దర్భంగాలో రూ.12,100 కోట్ల వ్యయంతో రైల్వే , రోడ్లు, గ్యాస్ మౌలిక సదుపాయలతో కూడిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు ప్రధాని మోడీ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ.. అతి తక్కువ ధరలకే మందులను జన ఔషధి కేంద్రాలు అందిస్తున్నాయని చెప్పారు. ఆరోగ్యానికి సంబంధించి ప్రభుత్వం అవలంభిస్తోన్న సమగ్ర విధానాన్ని ఆయన వివరించారు. ప్రభుత్వ ఆరోగ్య ప్రాధాన్యత అంశాల్లో మొదటిది వ్యాధుల నివారణ అని, రెండోది ఆరోగ్యం సరైన నిర్ధారణ అని, మూడోది తక్కువ ఖర్చుతో వైద్యసేవలు, ఔషధాల లభ్యత అని, నాలుగోది చిన్న పట్టణాల్లో మెరుగైన వైద్యం అందించడమని, ఐదోది ఆరోగ్య రంగంలో సాంకేతితను విస్తరించడమని ప్రధాని మోడీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా కాచిగూడ రైల్వే స్టేషన్ లో నిర్వహించిన కార్యక్రమంలో హైదరాబాద్ డివిజన్ డివిజనల్ రైల్వే మేనేజర్ లోకేష్ విష్ణోయ్, హైదరాబాద్ డివిజన్ అదనపు డివిజనల్ రైల్వే మేనేజర్ ఎమ్.ఏ.రెహ్మాన్ ఇతర రైల్వే అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లోకేష్ విష్ణోయ్ మాట్లాడుతూ.. రైల్వే స్టేషన్లలో ప్రయాణికులు, సందర్శకులకు జన ఔషధి ఉత్పత్తులు సులభంగా లభించడానికి వీలు కల్పిస్తామన్నారు. కాచిగూడ స్టేషన్ ప్రాంగణంలో ప్రారంభించబడిన ఈ జన ఔషధి కేంద్రం సరసమైన ధరలకు నాణ్యమైన మందులను కొనుగోలు చేయడంలో ప్రజలతో పాటు వేలాది మంది ప్రయాణికులకు ప్రత్యేకంగా ఉపయోగపడుతుందని అన్నారు. ప్రజల విభినన అవసరాలను తీర్చేందుకు భారతీయ రైల్వే కట్టుబడి ఉందన్నారు.



## మళ్లీ మోదీ పాదాలకు మొక్కిన నితీష్..

**జనపదం, బీహార్ :** లోక్‌సభ ఎన్నికలకు ముందు తిరిగి ఎన్డీయేలోకి వచ్చిన బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్.. ప్రధాని మోదీ పట్ల బహిరంగ వేదకలపై కూడా తిరుగులేని మద్దతును చాటుకుంటున్నారు. దర్భంగాలో బుధవారం జరిగిన ర్యాలీలోనూ నితీష్ ఇదే తరహాలో విధేయత చాటుకున్నారు. మోదీ పాదాలకు నితీష్ మొక్కే ప్రయత్నం చేశారు. అయితే వెంటనే మోదీ ఆయనను వారించారు. రూ.12,1000 కోట్ల విలువైన ప్రాజెక్టులను ప్రారంభించడం, జాతికి అంకితం చేసేందుకు ప్రధాన మంత్రి బీహార్ లో పర్యటించారు. దేశ వ్యాప్తంగా పలు రైల్వేస్టేషన్లలో 18 జన్ ఔషధి కేంద్రాలను కూడా జాతికి ప్రధాని అంకితం చేశారు. ఈ సందర్భంగా దర్భంగాలో ఏర్పాటు చేసిన ర్యాలీలో రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా నడిపించడంలో నితీష్ చేసిన కృషిని మోదీ ప్రశంసించారు. సుపరిపాలన అంటే ఏమిటో నితీష్ చూపించారని, జంగిల్ రాజ్‌గా ఉండే బీహార్‌ను ఇంత ఉన్నత స్థితికి తీసుకువెళ్లిన నితీష్‌ను ఎంత అభినందించినా తక్కువేనని అన్నారు. అనంతరం నితీష్ ప్రసంగిస్తూ, రాష్ట్రాభివృద్ధికి కేంద్రం ఇస్తున్న మద్దతుకు గాను ప్రధానికి కృతజ్ఞతలు తెలిపారు. తన ప్రసంగం ముగియగానే ఆయన నేరుగా ప్రధాని కూర్చున్న చోటుకు వెళ్లి ఆయన పాదాలకు మొక్కే ప్రయత్నం చేయడంతో మోదీ వారించారు. నితీష్ కుమార్ గత జూన్‌లో ఎన్డీయే పార్లమెంటరీ సమావేశం సమయంలోనూ ప్రధాని మోదీ పాదాలకు మొక్కే ప్రయత్నం చేశారు. ప్రధాని వెంటనే వారించి ఆయనతో కరచాలనం చేశారు.

# రైతులను ఏడిపిస్తున్న రైస్ మిల్లర్లు

- కొర్రీలు పెట్టి తరుగు తీయొద్దు..
- మీరేమన్నా చేసుకోండి... ధాన్యం కొనండి...
- మెదక్ ఎంపీ రఘునందన్ రావు
- కాంగ్రెస్ ప్రభుత్వానికి డిమాండ్



**జనపదం, మెదక్ :** రైస్ మిల్లర్లు రైతులను ఏడిపిస్తున్నారని మెదక్ ఎంపీ ఎం.రఘునందన్ రావు ధ్వజమెత్తారు. హవేలిఘనపూర్ (మం) తొగిటలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం పరిశీలించారు. మాయిశ్చర్ తక్కువ ఉందని, నూకలు వస్తున్నాయని, వడ్లు రంగు మారాయని రైతులను ఇబ్బంది పెట్టొదని సూచించారు. ఆరుగాలం కష్ట పడ్డ రైతు ధాన్యాన్ని మిల్లులోకి తీసుకొస్తే కొర్రీలు చెప్పి మిల్లర్లు తరుగు తీస్తున్నారని అవేదన వ్యక్తం చేశారు. అన్నం పెట్టే రైతన్నకు సున్నం పెట్టొదని కాంగ్రెస్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. నెల రోజుల నుంచి రైతులు ఇబ్బంది పడుతున్నారు. సన్నాలకు రు. 500 బోనస్ ఇస్తారనుకుంటే రూ.2300 కూడా కొనడానికి ఎవరు ముందుకు రావడం లేదన్నారు. వంద లారీలు అవసరమున్న చోట మూడు లారీలు పంపిస్తే రైతన్న దుస్థితి ఏం కావాలన్నారు. కేంద్ర ప్రభుత్వమే సుతిల్ దారం మొదలుకుని గన్నీ సంచులు అన్నీ ఇస్తుందన్నారు. కొనుగోలు చేసిన ధాన్యానికి ఢిల్లీ నుంచి డబ్బులు వస్తాయి. సివిల్ సప్లై లో కమిషనర్ ఏం మాట్లాడుతున్నాడో ఆ శాఖలో ఏం జరుగుతుందో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి తెలియదన్నారు. కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యాన్ని మాత్రం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఎలాంటి సాంకేతిక పరిజ్ఞానం లేకుండా రైతుకు పరీక్షలు పెట్టకుండా రైతును కాపాడాలన్నారు. దళారులను ఎంకరేజ్ చేసే వ్యవస్థ పీఏసీఎస్, ఐకేపీ ద్వారా నడుస్తుండడం బాధాకరమన్నారు. సీఎం రేవంత్ రెడ్డికి, కేటీఆర్ ఇద్దరూ ఏం పనిలేని దొంగలే అ టన్నారు. ఒకాయన ఢిల్లీకి వెళ్ళాడు.. మరో ఆయన పోనీకి రెడీ ఉన్నాడన్నారు. ఎవరు ఎక్కడికైనా వెళ్ళండి ధాన్యం మాత్రం కొనండని సూచించారు.

**వివాదం బాధాకరం..**

రేవంత్ రెడ్డి ఏరియా లగచర్లలో వివాదం బాధాకరమని ఎంపీ రఘునందన్ అన్నారు. లగచర్ల వివాదం, మల్లన్న సాగర్ వివాదం రెండూ ఒక్కటేనని పేర్కొన్నారు. మల్లన్న సాగర్ కట్టినప్పుడు మెదక్ జిల్లాలో కేసీఆర్, హరీష్ రావు రైతులను ఎత్తుకెళ్లారని, నిన్నటి నుంచి అదే తరహాలో లగచర్లలో మూడు తండాలలో మనుషులు కనిపిస్తలేరన్నారు. కాంగ్రెస్ , బీఆర్ఎస్ రెండింట్లో ఏం వేరువేరే కనిపిస్తలేదన్నారు. కేసీఆర్ చేసిన విధానం రేవంత్ రెడ్డి కూడా చేస్తున్నాడని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా బీజేపీ అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్, నియోజకవర్గ ఇంచార్జి పంజా విజయ్ కుమార్, నాయకులు నందా రెడ్డి, ఎంఎల్ఎన్ రెడ్డి, రంజిత్ రెడ్డి, సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

## దాడులకు పాల్పడితే పీడీ యాక్ట్

- కలెక్టర్ దాడిపై కేసీఆర్ బహిరంగ క్షమాపణ చెప్పాలి
- ఫోన్ ట్యాపింగ్ నిందితులను వదిలిపెట్టం
- మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



**జనపదం, హైదరాబాద్ :** ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులపై దాడులకు పాల్పడితే పీడీ యాక్టు నమోదు చేయడానికి వెనకాడమని రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి హెచ్చరించారు. ప్రజాభిప్రాయ సేకరణ కోసం వచ్చిన వికారాబాద్ జిల్లా కలెక్టర్ పై దాడిని తీవ్రంగా ఖండించిన మంత్రి దాడి విషయంలో కేసీఆర్ స్పందించి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. బుధవారం హైదరాబాద్ లో ఆయన మీడియాతో మాట్లాడారు. కలెక్టర్ పై దాడికి సంబంధించి పోలీసుల విచారణ కొనసాగుతుందన్నారు. అన్ని కోణాల్లో దర్యాప్తు చేసి.. దీని వెనక కేటీఆర్, మాజీ ఎమ్మెల్యేలు ఇంకా ఎంత పెద్ద వారున్నా వదిలిపెట్టమన్నారు. జైలుకు వెళ్తే సానుభూతి కోసం చిల్లర రాజకీయాలకు బీఆర్ఎస్, కేటీఆర్ పాల్పడుతున్నారని విమర్శించారు. ఫోన్ టాపింగ్ కేసు విచారణ జరుగుతుందన్న మంత్రి అందులో బాధ్యులైన ఎవరినీ వదిలిపెట్టమన్నారు. ధాన్యం కొనుగోలు చేయకుండా రైతులను ఇబ్బంది పెట్టే రైస్ మిల్లర్లపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వారం రోజుల్లో మొత్తం ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. పత్తి కొనుగోలు విషయంలో కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ మాట్లాడటం లేదనీ వారి తీరు చూస్తుంటే.. బీఆర్ఎస్ కు సపోర్ట్ చేస్తున్నట్లు ఉందన్నారు.




## శబరిమల భక్తుల కోసం ఏఐ చాట్‌బాట్

### లోగో ఆవిష్కరించిన సీఎం విజయన్

**జనపదం, తిరువనంతపురం:** కేరళలో అయ్యప్ప స్వామి కొలువైన శబరిమలను సందర్శించే భక్తుల కోసం ఏఐ చాట్‌బాట్‌ను అందుబాటులోకి తెచ్చారు. శబరిమల యాత్రను మరింత సౌకర్యవంతం చేసేందుకు 'స్వామి చాట్‌బాట్'ను రూపొందించారు. పతనంతిట్ట జిల్లా యంత్రాంగం అభివృద్ధి చేసిన ఈ చాట్‌బాట్ లోగోను సీఎం పినరయి విజయన్ ఆవిష్కరించారు. 'శబరిమల తీర్థయాత్ర అనుభవాన్ని మెరుగుపరచడానికి పతనంతిట్ట జిల్లా యంత్రాంగం అభివృద్ధి చేసిన స్మార్ట్ ఏఐ సాధనం 'స్వామి' చాట్‌బాట్ లోగో ఆవిష్కరించడం గౌరవంగా ఉంది' అని ఆయన పేర్కొన్నారు. కాగా, ఆరు భాషలైన మలయాళం, ఇంగ్లిష్, హిందీ, తెలుగు, తమిళం, కన్నడలో శబరిమల గురించి సమగ్ర సమాచారాన్ని 'స్వామి చాట్‌బాట్' అందిస్తుంది. శబరిమలలో పూజా సమయాలతోపాటు రైల్వే, విమాన సౌకర్యాలను తెలియజేస్తుంది. స్మార్ట్‌ఫోన్‌లో కూడా ఈ చాట్‌బాట్‌ను వినియోగించుకోవచ్చు. శబరిమలలో నవంబర్ 15న 'మండల పూజా మహోత్సవం' ప్రారంభమవుతుంది. ఈ నేపథ్యంలో 'స్వామి చాట్‌బాట్'ను అందుబాటులోకి తెచ్చారు.

# ప్రజలు భయపడుతున్నారు..

- స్పష్టత లేని సమగ్ర కుటుంబ సర్వే..
- మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, భువనగిరి పార్లమెంట్ ఇన్చార్జి క్యామ మల్లేశం



**జనపదం, భువనగిరి :** రాష్ట్రంలో ప్రభుత్వం చేపడుతున్న సమగ్ర కుటుంబ సర్వే స్పష్టత ప్రణాళిక లేదని ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతా మహేందర్ రెడ్డి,బీఆర్ఎస్ పార్టీ భువనగిరి పార్లమెంట్ ఇన్చార్జి క్యామ మల్లేశం ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. బుధవారం జిల్లా బీఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సర్వే, కులగణనపై స్పష్టత, ప్రణాళిక లేదన్నారు. భువనగిరి ఖిల్లాను అన్ని రకాలుగా అభివృద్ధి చేసి పర్యాటక కేంద్రంగా చేయాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పై అనుచిత వ్యాఖ్యలు మానుకోవాలని, ఎన్నికలు ఇచ్చినా హామీలను పూర్తిగా విఫలమయ్యారని ఆరోపించారు. ప్రభుత్వం చేసే పనిలో చిత్త శుద్ధి లేదని, చిత్తశుద్ధి ఉండి ఉంటే ప్రతిపక్ష పార్టీగా స్వాగతిస్తామని అన్నారు. మూసీ ప్రక్షాళన అంటూ దిక్కు దివాలా లేని పాదయాత్రలు చేస్తున్నామని, పొటోలకు ఫోజులు ఇచ్చి పేపర్లలో వేయించుకుంటున్నారని ఎద్దేవా చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సంపూర్ణంగా, సంపూర్తిగా పారదర్శకంగా సర్వేలు నిర్వహించామని, మళ్లీ సర్వేలు ఎందుకు నిర్వహిస్తున్నారని ఆమె ప్రశ్నించారు. బీసీలపై చిత్తశుద్ధి ఉంటే మొదటగా బీసీ కులగణన సర్వే నిర్వహించాలన్నారు. బీసీ కులగణన కోసం ఆయా వర్గాలు డిమాండ్ చేస్తున్నాయిన, అలా అయితే రాజకీయాల్లో రిజర్వేషన్లు పెరిగే లబ్ధి పొందే అవకాశం ఉంటుందని అన్నారు. మొదట బీసీ కులగణన చేసిన తరువాతే స్థానిక ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సర్వేపై ముఖ్యమంత్రికి అవగాహన లేదని, సర్వే పేరుతో అనవసరంగా గ్రామాల్లో అమాయక ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. ఆధార్, పాన్, ఇతర ఐడెంటిటీ కార్డులు అడుగుతున్నారని, సైబర్ నేరగాళ్లు రోజురోజుకీ పెరుగుతున్నా తరుణంలో జరగరానిది ఏదైనా సంఘటన జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు. సర్వేలు మానుకొని ప్రజలకు అక్కర వచ్చే అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని ఆమె సూచించారు. సమావేశంలో టీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఏవీ కిరణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు జనగాం పాండు, ప్రధాన కార్యదర్శి నీల ఓం ప్రకాష్ గౌడ్, మాజీ జెడ్పీటీసీ సుబ్బారు బీరు మల్లయ్య, నాయకులు ర్యాకల శ్రీనివాస్, రహీం, బబ్లు, వీరేష్, సురేష్, ఆంజనేయులు పాల్గొన్నారు.



## గ్రూప్-3 పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు

- తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ ఎం.మహేందర్ రెడ్డి
- అన్ని స్థాయిల అధికారులకు పరీక్షల నిర్వహణపై శిక్షణ
- అధికారులతో వీడియో కాన్ఫరెన్స్

**జనపదం, కామారెడ్డి :** ఈనెల 17, 18 తేదీల్లో చేపట్టే గ్రూప్-3 పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని, పరీక్షల నిర్వహణ విజయవంతం చేయాలని తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ ఎం. మహేందర్ రెడ్డి తెలిపారు. బుధవారం పబ్లిక్ సర్వీస్ కమిషన్ సభ్యులతో కలిసి హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా గ్రూప్-3 పరీక్షల నిర్వహణపై జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, అదనపు కలెక్టర్లు, ఆర్డీవోలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ అన్ని దశల్లో ఏర్పాట్లలో లోటుపాట్లు లేకుండా జాగ్రత్తలు చేపట్టాలన్నారు. స్ట్రాంగ్ రూమ్ ఏర్పాట్లు పటిష్టంగా చేయాలన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద ఏర్పాట్లను శాఖాధికారి, సంబంధిత పరీక్షా కేంద్ర చీఫ్ సూపరింటెండెంట్ తో సమన్వయం చేసుకొని, ఒక రోజు ముందస్తుగా పూర్తి చేయాలన్నారు. తాగునీటి వసతి, కేంద్రం శానిటేషన్ చేయాలన్నారు. చీఫ్ సూపరింటెండెంట్ కు తప్ప మరెవ్వరికీ పరీక్షా కేంద్రం లోపలికి మొబైల్ ఫోన్ అనుమతి లేదన్నారు. పరీక్షా కేంద్రంలోకి మొబైల్ ఫోన్, పుస్తకాలు, గాడ్జెట్, ఎలక్ట్రానిక్ పరికరాలు, అనుమతి లేని సామాగ్రిని, క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టి, కేంద్రంలోకి రాకుండా చూడాలన్నారు. సెంటర్ లలో సీసీ . కెమెరాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. స్క్రైబ్ ల జాబితా పంపించినట్లు, వారికి సంబంధించి ఏర్పాట్లు చేయాలన్నారు. పరీక్షా విధుల సిబ్బంది, అధికారులు కేంద్రానికి ముందస్తుగా చేరుకొని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. పరీక్షల నోటిఫికేషన్ 2022 లో వచ్చినట్లు, పరీక్షల నిర్వహణలో ఎక్కడ సమస్యలు రాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, అబ్జర్వర్, రూట్ అధికారి, ఫ్లయింగ్ స్క్వాడ్, శాఖాధికారి, చీఫ్ సూపరింటెండెంట్, ఇన్విజిలేటర్లు అన్ని స్థాయిల వారికి పరీక్ష నిర్వహణ విషయమై తగు శిక్షణ ఇచ్చి, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్షలు స జావుగా పూర్తి చేయాలని చైర్మన్ అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, ఎస్పీ సింధు శర్మ, అదనపు కలెక్టర్లు శ్రీనివాస్ రెడ్డి, వి.విక్టర్, అద


## మంత్రి పదవి ఇస్తానని రేవంత్ మాటిచ్చారు..

- నాకు మాలల అభివృద్ధి, హక్కులు ముఖ్యం
- చెన్నూరు ఎమ్మెల్యే వివేక్

**జనపదం, చెన్నూరు :** కాకా కుటుంబంలో ఒకరికి రాష్ట్ర మంత్రివర్గంలో చోటు కల్పిస్తామని సీఎం రేవంత్ రెడ్డి తనకు హామీ ఇచ్చారని చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ కీలక వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డి తన మాట నిలబెట్టుకుంటారనే నమ్మకం తనకు ఉందన్నారు. బుధవారం మీడియాతో మాట్లాడిన ఆయన తనకు మంత్రి పదవిపై పెద్దగా ఆశ లేదన్నారు. కానీ మాలల అభివృద్ధి, హక్కులే తనకు ముఖ్యమన్నారు. హైదరాబాద్ లోని పరేడ్ గ్రౌండ్ లో జరగనున్న ఎస్సీల బహిరంగ సభకు మాలలు భారీ సంఖ్యలో హాజరై తమ ఐక్యతను చాటుకోవాలన్నారు.

# ప్రియురాలి దారుణ హత్య

- 20 ముక్కలుగా నరికి పూడ్చిపెట్టిన ప్రియుడు
- భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో దారుణ ఘటన



**జనపదం, ఖమ్మం :** జూలూరు పాడు మండలంలోని మాచిన పేట తండాలో దారుణం జరిగింది. ప్రియురాలు స్వాతి (32) ని అత్యంత కిరాతకంగా చంపిన ప్రియుడు భానోత్ వీరభద్రం, తన పత్తి చేలో పూడ్చిపెట్టిన ఘటన బుధవారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాలిలా ఉన్నాయి. మూడు రోజుల క్రితమే స్వాతిని వీరభద్రం తన ఇంట్లో దారుణంగా హత్య చేశాడు. అనంతరం 20 ముక్కలుగా నరికి, సంచిలో మూట గట్టి, తన పొలంలో పాతి పెట్టాడు. విషయం బయటకు పొ క్కడంతో కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రహమాన్, సీఐ ఇంద్రసేనా రెడ్డి, ఎస్ఐ రాణా ప్రతాప్ పొలం వద్దకు వెళ్ల పరిశీలించారు. పూడ్చి న మృత దేహాన్ని వెలికి తీశారు. వీరభద్రాన్ని అదుపులోకి తీసుకొని విచారణ ప్రారంభించారు. కాగా,,, మణుగూరు మండలం తోగ్గూడేనికి చెందిన స్వాతి ఆరేళ్లుగా వీరభద్రంతో సహ జీవనం చేస్తోంది. వీరభద్రం భార్య నందితో పాటే స్వాతి కూడా ఒకే ఇంట్లో వుంటున్నారు. వీరిద్దరికీ కొత్తగూడెంలోని ఒక ప్రైవేటు పాఠశాలలో పని చేస్తున్నపుడు పరిచయం ఏర్పడింది. అయితే, ఇటీవల సింగరేణిలో ఉద్యోగం రాక ఆత్మహత్య చేసుకున్న సాయిరాం తండాకు చెందిన పార్వతి, రత్న కుమార్ దంపతులు వీరభద్రం, స్వాతిలకు రూ. 16 లక్షలు ఇచ్చారు. ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి, ఇప్పించక పోవడంతో ఆ దంపతులిద్దరూ మనస్తాపానికి గురై గత నెల గడ్డి మందు తాగి ఆత్మహత్య చేసుకున్నారు. వీరి ఆత్మ హత్య అప్పుడు సంచలనంగా మారింది. ఇప్పుడు ఈ విషయంలోనే డబ్బులు తీసుకున్న వీరభద్రం, స్వాతిల మధ్య గొడవలు జరుగుతున్నట్లు తెలుస్తుంది. కుటుంబ తగాదాలతో పాటు వీరభద్రంపై కేసులు కూడా వున్నాయి. కాగా, స్వాతి హత్యకు గల కారణాలపై పోలీసులు ఆరా తీస్తున్నారు.

# ఎన్నికల ప్రచారంలో సీఎం



**ఘనస్వాగతం పలికిన మహారాష్ట్ర ప్రజలు....**

జనపదం, బ్యూరో : మహారాష్ట్ర శాసనసభ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ స్టార్ క్యాంపెయినర్‌గా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొంటున్నారు. ముంబయిలోని కీలక స్థానమైన వర్లి లో మాజీ ముఖ్యమంత్రి ఉద్ధవ్ ఠాక్రే కుమారుడు, మాజీ మంత్రి ఆదిత్య ఠాక్రే విజయాన్ని కాంక్షిస్తూ సీఎం రేవంత్ రెడ్డి బుధవారం రోడ్ షో నిర్వహించారు. షోకు ముందు ముఖ్యమంత్రి వర్లిలోని తిరుపతి బాలాజీ ఆలయంలో పూజలు చేశారు. కాగా, రేవంత్ కు ముంబయి ప్రజల నుంచి ఘన స్వాగతం లభించింది. రేవంత్ రెడ్డి ఫ్లెక్సీలను భారీ సంఖ్యలో ఏర్పాటు చేశారు. రోడ్ షోలో రేవంత్ రెడ్డితో పాటు శివసేన (యూబీటీ) అభ్యర్థి ఆదిత్య ఠాక్రే, ముంబయి నగర కాంగ్రెస్ అధ్యక్షురాలు వర్ష గైక్వాడ్ తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రంలో కమీషన్ల పాలన

**తెలంగాణను లూటీ చేస్తోన్న కాంగ్రెస్ నేతలు**
**6 గ్యారంటీల్లో ఒక్కటీ అమలు చేయలేదు**
**తెలంగాణ పైసలన్నీ మహారాష్ట్రలో ఖర్చులకు..**
**కాంగ్రెస్ కుట్రలను తిప్పికొట్టండి**
**మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో కేంద్రమంత్రి బండి సంజయ్**




**జనపదం, బ్యూరో:** తెలంగాణలో 'కమీషన్ల' పాలన కొనసాగుతోందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ విమర్శించారు. ప్రతి పనిలోనూ, కాంట్రాక్టుల్లోనూ 15 శాతం కమీషన్ తీసుకుంటూ తెలంగాణను లూటీ చేస్తున్నారని ఆరోపించారు. తెలంగాణ ప్రజలకిచ్చిన ఏ ఒక్క హామీని కూడా ఇప్పటి వరకు పూర్తిగా అమలు చేయలేదన్నారు. అయినా అన్ని హామీలు అమలు చేస్తున్నట్లుగా మహారాష్ట్ర ఎన్నికల్లో కోట్లాది రూపాయలు ఖర్చు పెట్టి యాడ్స్ ఇస్తూ మోసం చేయాలని చూస్తున్నారని ధ్వజమెత్తారు. 20 లక్షల మంది రైతులకు రుణమాఫీ ఇవ్వలేదని వ్యవసాయశాఖ మంత్రి ప్రకటించినా, తెలంగాణలో రుణమాఫీ అమలు చేసినట్లుగా మహారాష్ట్ర ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రచారం చేసుకుంటోందన్నారు. మహారాష్ట్ర ఎన్నికల్లో తెలంగాణ సొమ్మును ఖర్చు చేస్తూ తెలంగాణను మరింత దివాళా తీయిస్తున్నారని మండిపడ్డారు. ముస్లిం రిజర్వేషన్ల అమలు చెల్లదని సుప్రీంకోర్టు కొట్టేసినప్పటికీ మైనారిటీ రిజర్వేషన్ల అమలు పేరుతో మహారాష్ట్ర ప్రజలను మోసం చేయాలని చూస్తోందన్నారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా బుధవారం నాగపూర్ లో ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్, బీజేపీ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగడి మనోహర్ రెడ్డి, హిమాచల్ ప్రదేశ్ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాజీవ్ బిందాల్, కర్నాటక బీజేపీ ప్రతిపక్ష నేత నారాయణ స్వామితో కలిసి కేంద్రమంత్రి బండి సంజయ్ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు.

అనంతరం జరిగిన ప్రెస్ కాన్ఫరెన్స్ లో బండి సంజయ్ మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహారాష్ట్రకు వచ్చి మాట్లాడినవన్నీ పచ్చి అబద్ధాలే అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలన్నీ అమలు చేశామని చెప్పడం అవాస్తవమని అన్నారు. తెలంగాణ సొమ్మును వెచ్చించి మహారాష్ట్రలో యాడ్స్ ఇచ్చారని ఆరోపించారు. అయితే యాడ్స్ లో ఆరు గ్యారంటీల ఊసే లేదని, తప్పుడు హామీలతో ఇక్కడ ప్రజలను మోసం చేయాలనుకుంటున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలలో ఏ ఒక్కటీ పూర్తి స్థాయిలో అమలు చేయలేదన్నారు. మ్యానిఫెస్టోలో పొందుపర్చిన 420 హామీల్లో కూడా ఒక్కటీ అమలు చేయలేదని దుయ్యబట్టారు. కాంగ్రెస్ పార్టీ తొలుత హిమాచల్ ప్రదేశ్‌లో 10 గ్యారంటీలిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చారన్నారు. కర్ణాటకలో పాంచ్ న్యాయ్ పేరుతో, తెలంగాణలో ఆరు గ్యారంటీల పేరుతో అధికారంలోకి వచ్చాక ప్రజలను నిలువునా మోసం చేశారని ఆయన విమర్శించారు. హర్యానాలోనూ ఇట్లాంటి హామీలతో అధికారంలోకి రావాలని భావిస్తే, అక్కడి ప్రజలు కాంగ్రెస్‌ను తిప్పి కొట్టారన్నారు. ఇప్పుడు మళ్లీ మహారాష్ట్రలోనూ మహిళలకు రూ.3 వేలు, నిరుద్యోగ యువతకు రూ.4 వేలు ఇస్తామని హామీలు గుప్పిస్తున్నారని ఎద్దేవా చేశారు. కులగణన వాగ్దానం చేస్తూ మోసం చేయాలని ప్రయత్నిస్తున్నారని అన్నారు. తెలంగాణలో కుల జనగణన పేరుతో ఆస్తిపాస్తుల వివరాలు సేకరించాలని చూస్తుంటే ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని బండి సంజయ్ అన్నారు. కులగణన సంగతి తరువాత ముందుగా 6 గ్యారంటీలను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.



# రైతులను తప్పుదోవ పట్టించేందుకే పాదయాత్ర..

**బీఆర్ఎస్ అబద్ధపు ప్రచారాన్ని రైతులు నమ్మే పరిస్థితి లేరు..**
**అడుగడుగునా అవమానాలు జరిగినా వారు మారేలా లేరు..**
**కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్**

**జనపదం, కోరుట్ల :** గత పదేళ్ల కాలంలో బీఆర్ఎస్ ప్రభుత్వ అసమర్ధ విధానాలతో తెలంగాణను అన్ని రంగాల్లో నాశనం చేశారని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు ఆరోపించారు. బుధవారం జువ్వాడి భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజలు బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని రాజకీయంగా సమాధి చేసి, పునర్ నిర్మాణ బాధ్యతను కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి ఇచ్చారన్నారు. కేసీఆర్ ముందుచూపు లేకుండా రూ.7 లక్షల కోట్ల అప్పులు చేసి రాష్ట్రాన్ని దివాలా తీయించారని, దీంతో నెలకు రూ.7 వేల కోట్ల వడ్డీని రేవంత్ రెడ్డి సర్కార్ కడుతోందని, అయినా ఎన్ని అడ్డంకులు వచ్చినా సంక్షేమ పథకాలు అమల్లో వెనక్కి తగ్గకుండా రాష్ట్రాన్ని ముందుకు తీసుకు పోతున్నామన్నారు. కోరుట్ల నియోజకవర్గంలో ఏకైక వ్యవసాయ ఆధారిత పరిశ్రమ అయిన ముత్యంపేట చక్కెర ఫ్యాక్టరీని మూసివేసిన ఘనత బీఆర్ఎస్ దేనని అన్నారు. నిజామాబాద్ ఎంపీగా కవిత గెలిచిన తర్వాత వంద రోజుల్లో చక్కెర ఫ్యాక్టరీ పునరుద్ధరణ చేస్తామని చెప్పి రైతులను, మోసం చేశారని, అదే విధంగా కోరుట్ల మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు ఫ్యాక్టరీ పునరుద్ధరణ చేయని పక్షంలో ప్రధాన గేటుకి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంటానన్న విషయన్ని గుర్తు చేశారు. ఇప్పుడు ఆయన కొడుకు కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కూడా రైతుల కోసం ప్రాణాలు ఇస్తానని పలకడం కల్వకుంట్ల కుటుంబానికి చెందుతుందని అన్నారు. ప్రజలను, రైతులను మభ్య పెట్టడంలో అక్కడ కేసీఆర్, కేటీఆర్ లకు నకిలీలుగా ఇక్కడ కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ లు ప్రజలను మభ్య పెడుతూ తిరుగుతున్నారని, అప్పట్లో బీఆర్ఎస్ ప్రభుత్వం, నాటి కోరుట్ల ఎమ్మెల్యే అసమర్థత వల్ల ఫ్యాక్టరీ మూతపడిందన్నారు. కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ చేపట్టిన పాదయాత్రలో రుణమాఫీ గురించి రైతులను ప్రశ్నలు అడగగా మాకు రుణమాఫీ జరిగిందని రైతులు తెలపడంతో ఖంగు తిన్నారని తెలిపారు. రూ.18 వేల కోట్ల పైచిలుకు రైతు రుణాలను మాఫీ చేసిందని, దీంతో పోల్చితే నాడు బీఆర్ఎస్ పాలనలో చాలా తక్కువ రుణాలు మాఫీ అయ్యాయని, అది కూడా రూ.లక్ష రుణం ఉన్న రైతులకు కేవలం యేడాదికి 25 వేల వరకు మాత్రమే రుణాలు చెల్లించారని, అది రుణం వడ్డీకే సరిపోయిందన్నారు. కోరుట్ల నుంచి జగిత్యాల వరకు చేపట్టిన యాత్ర తిన్నది అరగక చేపట్టిందని మండిపడ్డారు. రైతులకు బేడీలు వేసి దుర్మార్గ చరిత్ర ఉన్న బీఆర్ఎస్ నాయకులు రైతుల సంక్షేమం గురించి మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమంతో పాటుగా రైతుల క్షేమం సంక్షేమం కోసం రేవంత్ రెడ్డి ప్రభుత్వం కృషి చేస్తుందని, రైతు వ్యతిరేక పార్టీలు అయిన బీఆర్ఎస్ నాయకుల విష ప్రచారాలను రైతులు కానీ ప్రజలు కానీ నమ్మే పరిస్థితి లేదని అన్నారు. కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు తిరుమల గంగాధర్, మండల అధ్యక్షుడు కొంతం రాజం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పెరుమాండ్ల సత్యనారాయణ, కోరుట్ల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఏలేటి మహిపాల్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు ఎంభేరి నాగ భూషణం, సంగలింగం, పుప్పాల ప్రభాకర్, జిల్లా మైనార్టీ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు వసీమ్, ఇబ్రహీంపట్నం మండల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వెంకట్ రెడ్డి, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రీజ్జు, కాంగ్రెస్ నాయకులు మాజీ కౌన్సిలర్ సోగ్రాబీ, మ్యాకల నర్సయ్య, సోషల్ మీడియా కో ఆర్డినేటర్ భూమేష్ తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ టాస్క్

- **హైడ్రాకు మరిన్ని పవర్స్..**
- **జంట జలాశయాల బాధ్యత కూడా..**
- **నీటి సరఫరాకే వాటర్ బోర్డు పరిమితం**
- **రోజురోజుకు బలం పుంచుకుంటున్న అథారిటీ**




**జనపదం, హైదరాబాద్ సిటీ:** ప్రభుత్వ స్థలాలు, చెరువుల పరిరక్షణ కోసం ఏర్పాటు చేసిన హైడ్రాకు రేవంత్ సర్కార్ మరో కీలక బాధ్యతను అప్పగించింది. హైదరాబాద్, సికింద్రాబాద్ నగర ప్రజల దాహార్తిని తీర్చే జంట జలాశయాలు ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ పరిరక్షణ బాధ్యతలను కూడా ఇకపై హైడ్రానే చూసుకోనుంది. ప్రస్తుతం ఈ బాధ్యతలు వాటర్ బోర్డు చూస్తుండగా ఇక నుంచి నీటి సరఫరాకే పరిమితం కానుంది.

**హైడ్రాకు అదనపు బాధ్యతలు..**

గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని చెరువులు, కుంటలు, ప్రభుత్వ స్థలాలు, నాలాల పరిరక్షణ కోసం 'హైడ్రా'ను ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. ఇప్పటికే నగరంలోని చెరువుల ఎఫ్‌టీఎలు, బఫర్‌జోన్లు ఆక్రమించి నిర్మించిన వందల కొద్ది అక్రమ నిర్మాణాలను హైడ్రా నేలమట్టం చేసింది. మరికొందరు ఆక్రమణదారులకు నోటీసులు జారీ చేశారు. ఇక హైడ్రా పరిధిని ఎప్పటికప్పుడు విస్తరిస్తున్నారు. తొలుత హైదరాబాద్ వరకే పరిమితం చేసిన సర్కార్.. ఆ తర్వాత ఔటర్ రింగు రోడ్డు పరిధి వరకు విస్తరించారు. నగరంలోని ట్రాఫిక్ సమస్యలకు చెక్ పెట్టడం, పుట్‌పాత్‌ల ఆక్రమణల కూల్చివేత బాధ్యతలను సైతం హైడ్రాకే కట్టబెట్టారు. తాజాగా సర్కార్ మరో కీలక నిర్ణయం తీసుకుంది. హైదరాబాద్ తాగునీటి అవసరాలు తీర్చే జంట జలాశయాల పరిరక్షణ బాధ్యతలను కూడా హైడ్రాకే కట్టబెట్టారు. చారిత్రక ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ పరీవాహక ప్రాంతాలు, జలాశయాల పరిరక్షణ బాధ్యతను ఇక నుంచి హైడ్రానే చూసుకోనుంది. హైదరాబాద్ వాటర్ బోర్డు కేవలం నీటి సరఫరాకే పరిమితం కానుంది. హైదరాబాద్ మెట్రో వాటర్ బోర్డు ఏర్పాటు తర్వాత ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ జలాశయాలను బోర్డు పరిధిలోకి తీసుకువచ్చారు. దీంతో వాటర్ బోర్డు అధికారులు జంట నగరాలకు (హైదరాబాద్, సికింద్రాబాద్) తాగునీటిని సరఫరాపై ఎక్కువగా ఫోకస్ పెట్టారు. కానీ జలాశయాల క్యాచ్మెంట్ ఏరియాలు, ఎఫ్టీఎల్, బఫర్ జోన్లలో ఆక్రమణల గురించి వాటర్ బోర్డు అధికారులు పెద్దగా పట్టించుకోలేదు. దీంతో జలాశయాల పరిధిలో పెద్ద ఎత్తున కబ్జాలు జరిగాయి.

ఉస్మాన్ సాగర్ కు 46 చదరపు కిలోమీటర్ల పరిధిలో విస్తరించి ఉండగా.. నీటి నిల్వ సామర్థ్యం 3.9 టీఎంసీలు. జలాశయం పరిధిలో మొత్తం 84 గ్రామాలున్నాయి. ఈ గ్రామాల్లో కీలకమైన జన్వాడ, శంకర్ పల్లి, కోకాపేట, నార్సింగి, ఖానాపూర్, మంచిరేవుల, బొంతక్పల్లి, చిన్న మంగళారం, చిల్కూరు, హిమాయత్నగర్, మొత్కుపల్లి, అప్పాజిగూడ, మేకన్గడ్డ వంటివి ఉన్నాయి. ఉస్మాన్సాగర్ సమీపంలోనే ఉన్న గచ్చిబౌలి, కొండాపూర్, నానక్రామ్గూడ, మాదాపూర్ ప్రాంతాలు ఐటీహబ్ గా డెవలప్ అయ్యాయి. హిమాయత్ సాగర్ 35 చదరపు కిలోమీటర్లలో విస్తరించి ఉండగా.. నీటి నిల్వ సామర్థ్యం 2.9 టీఎంసీలు. శంషాబాద్, మొయినాబాద్, సుల్తాన్పల్లి, నర్కూడా, నాగిరెడ్డిగూడ, అజీజ్నగర్, కొత్వాల్గూడ, కవ్వగూడ తదితర ప్రాంతాలు ఈ జలాశయం పరిధిలోకి వస్తాయి. ఈ ప్రాంతాల్లో వర్షాలు కురిస్తే ఆ వర్షపు నీరు నేరుగా హిమాయత్ సాగర్, ఉస్మాన్ సాగర్ కు చేరుకుంటాయి. ఈ రెండు జలాశయాల పరీవాహక ప్రాంతాలను పరిరక్షించేందుకు 1995లో అప్పటి ప్రభుత్వం ప్రత్యేకంగా జీవో 111 తీసుకు వచ్చింది. ఈ జీవో ప్రకారం జలాశయాలకు 10 కిలోమీటర్ల పరిధిలో ఎలాంటి భారీ నిర్మాణాలు, భారీ పరిశ్రమలు చేపట్టకూడదు.

**హైడ్రాకు అధికారాలు..**

వాటర్ బోర్డు నిర్లక్ష్యం కారణంగా భారీగా అక్రమ నిర్మాణాలు వెలిశాయి. బోర్డుకు ప్రత్యేకంగా విజిలెన్స్ సెల్ ఆక్రమణలను అడ్డుకోలేకపోయింది. దీంతో వారసత్వ కట్టడాలుగా ఈ రెండు జంట జలాశయాల పరిరక్షణ బాధ్యతలను సర్కార్ హైడ్రాకు అప్పగించింది. ఈ రెండు జలాశయాలకు సమీపంలో భారీగా నిర్మించిన ఫాంహౌస్లు, ఇతర చోట్ల నుంచి వచ్చి కలుస్తున్న మురుగును అడ్డుకోవటం, నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన అక్రమ కట్టడాలను కూల్చివేసే బాధ్యతను హైడ్రాకు అప్పగించినట్లు తెలుస్తోంది.

## మాకు అధికారం ఉంది

**(మొదటిపేజీ తరువాయి)** కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా బతుకమ్మకుంటపై రంగనాథ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. రెండు నెలల్లో బతుకమ్మ కుంటకు పూర్వ వైభవం తీసుకొస్తామని వెల్లడించారు. బతుకమ్మకుంట ప్రాంతంలో ఉన్న ఇండ్ల కూల్చివేతలు ఉండవని, కేవలం బతుకమ్మకుంటను పునరుద్దరిస్తామని స్పష్టం చేశారు. స్థానిక ప్రజల్లో కూల్చివేతలు ఉంటాయనే అపోహ ఉందని, ఆ అపోహలు తొలగించేందుకే బతుకమ్మకుంటకు వచ్చినట్లు చెప్పారు.

**ఉన్నదాంట్లోనే పునరుద్దణ..**

ప్రస్తుతం ఉన్న ఐదెకరాల విస్తీర్ణంలోనే పునరుద్దణ చేస్తామని రంగనాథ్ వెల్లడించారు. బతుకమ్మ కుంటలోకి వరద నీరు వచ్చే మార్గాలపై రెవెన్యూ, నీటిపారుదల శాఖ అధికారులతో చర్చిస్తామన్నారు. హైడ్రాకు నోటీసులు ఇచ్చే అధికారం ఉందని, హైడ్రా నోటీసులు అక్రమణదారులకు వెళ్తూనే ఉంటాయని హెచ్చరించారు. నాగారంలో రోడ్డు కబ్జా చేసి కట్టిన నిర్మాణాలను బుధవారం కూల్చేశామని తెలిపారు. ఐదు కాలనీలకు వెళ్ళే రోడ్డును ఆక్రమించారని, తమకు స్థానికులు ఫిర్యాదు చేయడంతో సర్వే చేశామన్నారు. 15 ఏళ్లుగా కబ్జాలో ఉన్న నిర్మాణాలను తొలగించామని హైడ్రా కమిషనర్ రంగనాథ్ పేర్కొన్నారు. అయితే బతుకమ్మకుంట వద్ద హైడ్రా కమిషనర్ పర్యటన నేపథ్యంలో బుధవారం ఉదయం నుంచి హైటెన్షన్ వాతావరణం నెలకొంది. బతుకమ్మ కుంట ఆక్రమణలపై హైడ్రాకు ఫిర్యాదులు వచ్చాయి. ఈ క్రమంలోనే బతుకమ్మకుంటను పరిశీలించాలని రంగనాథ్ నిర్ణయించారు. రంగనాథ్ పర్యటన నేపథ్యంలో భారీగా పోలీసులు మోహరించారు. అయితే తమ ఇళ్లను కూల్చవద్దంటూ స్థానికులు నిరసనకు దిగారు. ఇళ్లను తొలగించకుండా చెరువు సుందరీ కరణ పనులు చేయాలంటూ స్థానికులు డిమాండ్ చేశారు. చివరకు బతుకమ్మకుంటను పరిశీలించిన హైడ్రా కమిషనర్.. అక్కడి ప్రజలతో మాట్లాడారు. ఇండ్లను కూల్చబోమని.. కేవలం బతుకమ్మకుంటను పునరుద్దరిస్తామని చెప్పడంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.




### మళ్లీ కూల్చివేతలు..

మరోవైపు నగరంలో హైడ్రా కూల్చివేతలు మళ్లీ మొదలయ్యాయి. బుధవారం నాగారంలో అక్రమ నిర్మాణాలను హైడ్రా అధికారులు కూల్చివేశారు. రాంపల్లి సమీపంలో రాజ్ సుఖ్‌నగర్ కాలనీలో మెయిన్ రోడ్డును ఆక్రమించి నిర్మించిన అక్రమ నిర్మాణాలు హైడ్రా కూల్చివేసింది. రెండు బృందాలుగా ఏర్పడి హైడ్రా కూల్చివేతలు చేపట్టింది.

# వేడుకలకు వేళాయే..

**(మొదటిపేజీ తరువాయి)** గ్రేటడ్ స్కూల్స్ ఏర్పాటు, ప్రభుత్వ పాఠశాలకు ఉచిత కరెంట్, తదితర కార్యక్రమాలను విద్యార్థులకు వివరించడంతో పాటు భవిష్యత్తు ప్రణాళికల గురించీ చర్చించనున్నారు. వేడుకల చివరి రోజైన డిసెంబరు 9న హైదరాబాద్‌లో వేలాది మంది కళాకారులతో ప్రదర్శనలు, లేజర్ షోలు, క్రాకర్స్ ప్రదర్శనలు నిర్వహించాలని సబ్ కమిటీ నిర్ణయం తీసుకుంది. ఆ రోజు ఇటీవల తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా ఎంపికైన గ్రూప్-4 అభ్యర్థులకు నియామక పత్రాలను అందజేసేందుకు సిద్ధమవుతున్నది. మరోవైపు ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న ఈ కార్యక్రమాల నిర్వహణ ఏర్పాట్లపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి వివిధ శాఖలకు చెందిన ఉన్నతాధికారులతో సమావేశమై దిశానిర్దేశం చేశారు. 26 రోజుల పాటు జరిగే వేడుకల్లో పరిశ్రమల ఏర్పాటుకు సంబంధించి కంపెనీలతో ఒప్పందాలు చేసుకుంటారు. వీటితో పాటు స్పోర్ట్స్ యూనివర్సిటీ నిర్మాణ పనులకు, 16 నర్సింగ్ కళాశాలలు, 28 పారామెడికల్ కాలేజీల ప్రారంభోత్సవం, ఉస్మానియా ఆస్పత్రి నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నారు. అలాగే కొత్తగా ఏర్పాటు చేసిన రాష్ట్ర డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ ను ప్రారంభిస్తారు. పోలీస్ శాఖ ద్వారా డ్రగ్స్ వ్యతిరేక కార్యక్రమాలు, డాగ్ షోలు, పోలీస్ బ్యాండ్ ప్రదర్శనలు నిర్వహిస్తారు. అందుకు సంబంధించిన ఏర్పాట్లను చేయాలని ఇప్పటికే డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కార్యదర్శులను ఆదేశించారు. ఈ విజయోత్సవ వేడుకల్లో భాగంగా ములుగు జిల్లాలోని కమలాపూర్ లో మూతపడిన రేయాన్స్ పరిశ్రమను రూ.4 వేల కోట్లతో పునరుద్ధరించేందుకు కాంగ్రెస్ సర్కార్ ఏర్పాట్లు చేస్తున్నది. దీని గురించి విస్తృతంగా ప్రచారం చేయాలని కాంగ్రెస్ శ్రేణులకు కీలక సూచనలు చేసింది. కాంగ్రెస్ సర్కార్ తీసుకొచ్చిన పథకాలను విస్తృతంగా ప్రచారం చేయడానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు.

# కూల్చడం మీ తరం కాదు..



**(మొదటిపేజీ తరువాయి)** అరెస్టు కోరుతూ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ అనుమతి కోరామనీ ఈ కేసు విచారణకు ప్రజా ప్రభుత్వానికి ఆయన సహకరిస్తారని ఆశిస్తున్నట్లు చెప్పారు. ఒకవేళ గవర్నర్ తిరస్కరిస్తే చట్టం ప్రకారం ఏం చేయాలో అదేవిధంగా ముందుకు వెళ్తామని స్పష్టం చేశారు. రాష్ట్రంలో వ్యవసాయ రంగంతో పాటు పారిశ్రామిక అభివృద్ధి అవసరం ఉందన్న భట్టి.. యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగ కల్పన ప్రజా ప్రభుత్వ ప్రధాన ఉద్దేశ్యమన్నారు. బాగా వెనుకబడిన కొడంగల్ నియోజకవర్గంలో పారిశ్రామిక అభివృద్ధి చేసి స్థానికులకు ఉద్యోగులు ఇవ్వాలని సీఎం భావించారని, భూమి కోల్పోతున్న బాధ అందరికీ ఉంటుందన్నారు. వారి బాధ ఏంటో ప్రభుత్వానికి తెలుసన్నారు. బాధితులకు మెరుగైన ఆర్అండ్ఆర్ ప్యాకేజీ ఇవ్వాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు భట్టి విక్రమార్క చెప్పారు. బీఆర్ఎస్ నేతలు కావాలనే కుట్ర ప్రకారం అరాచక శక్తులను అక్కడ పెట్టారనీ జిల్లా కలెక్టర్, జిల్లా అధికారులపై దాడులకు అమాయక గిరిజన ప్రజలను రెచ్చగొట్టారన్నారు.

రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందాలనేదే ప్రజా ప్రభుత్వం లక్ష్యమన్నారు. ఇందులో భాగంగానే రీజనల్ రింగ్ రోడ్– ఔటర్ రింగ్ రోడ్ మధ్యలో పరిశ్రమల ఏర్పాటుకు క్లస్టర్స్ ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. ప్రజలు, ఉద్యోగాలు పరిశ్రమలు కావాలని కోరుకుంటున్నారనీ అవి రావడం ప్రతిపక్షాలకు ఇష్టం లేదన్నారు. ప్రభుత్వ రంగాల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేసే ప్రక్రియను ముందుకు తీసుకు వెళ్తూనే పరిశ్రమలను తీసుకువచ్చి ప్రైవేటు రంగంలో కూడా తెలంగాణ నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తున్నామన్నారు. కాంగ్రెస్ పాలనలో పని చేసిన అధికారులకు ప్రభుత్వం అండగా ఉంటుందన్న భట్టి కుట్రపూరితంగా దుర్మార్గమైన దాడుల పట్ల ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. ఉద్యోగులు అధైర్య పడకుండా వారి ఉద్యోగ ధర్మాన్ని నిర్వర్తించాలని కోరారు. కలెక్టర్ పై దాడి చేసి భయభ్రాంతులకు గురి చేద్దామని అనుకుంటే పొరపాటు అన్న భట్టి చట్టాన్ని అతిక్రమించే వారిపై చట్ట ప్రకారం చర్యలు తప్పవన్నారు. పదేళ్లు సీఎంగా పని చేసిన కేసీఆర్ కలెక్టర్ పై జరిగిన దాడిపై స్పందించి.. అది సబబో కాదో చెప్పాలని డిమాండ్ చేశారు.

Printed and Published Mallika. On behalf of Sri Krishna Vande Jagadgurum Publications, Published at Banjara Hills Road , Erramazill 6-3-562-14, Hyderabad - Telangana 500082.
Printing at Colour Graphics, 2-6-652/12, Amberpet Musarambagh Road ,Hyderabad, 500013 Telangana. Editor Sramik (Responsible for selection of News under the PRB act )
Reg no APTEL / 2012/46581, Phone Number 9849290606, Email ID : janapadham0606@gmail.com